
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | జూన్ 17, 2024 | www.navatelangana.com

ఇస్లాం మతస్తులు పవిత్ర పండుగ బక్రీద్

● శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

త్యాగానికి ప్రతీకగా ఇస్లాం మతస్థులు జరుపుకునే పవిత్ర పండుగ బక్రీద్ అని తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ముస్లిం సోదర- సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ మానవాళికి ఇస్తున్నదని ఆయన చెప్పారు.భక్తిని, త్యాగ గుణాన్ని ఈ పండుగ తెలియజేస్తుందని తెలిపారు. తమకు ఉన్నంతలో ఇతరులకు దానం చేయాలనే గొప్ప గుణాన్ని బక్రీద్ తెలియజేస్తుందని తెలిపారు.

కలెక్టర్ హరిచందనకు ఘన సన్మానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా సుమారు ఐదు నెలల కాలం పాటు బాధ్యతలు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న కలెక్టర్ హరిచందన దాసరికి నల్లగొండ నూతన కలెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా రెవెన్యూ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, పూర్ణచంద్ర, కలెక్టరేట్ ఏవో మోతిలాల్, జిల్లా పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, కలెక్టర్ సీసీలు ప్రసాద్, కరుణాకర్‌రెడ్డి, గన్‌మెన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతన జీవోను సవరించాలి

● రోజు కూలి రూ.600కు పెంచాలి
● వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



నవతెలంగాణ-మిర్యాలగూడ

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను వెంటనే సవరించి వ్యవసాయ కూలి రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం, నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశంలో అయన మాట్లాడుతూ.. 2012 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతన జీవోను సవరించి కూలి రేట్లు పెంచిందని 2014లో ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లు పరిపాలించినా కనీస వేతన జీవోను రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చాల్సి ఉన్నా మార్చకుండా కేసీఆర్ ప్రభుత్వము వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వేతన జీవోను సవరించి కూలి రేట్లు పెంచుతూ గ్రామాల్లో రెవిన్యూ అధికారుల ద్వారా ప్రచారం చేసి అమలయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదని, వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలిచ్చి అర్హులైన వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గుడిసె వాసులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూలీలే ఉపాధి పనికి దూరం అయ్యే విధంగా పొమ్మనలేక పొగబెట్టిన విధంగా కొత్త కొత్త నిబంధనలను తెచ్చి, ఉపాధి హామీ చట్టాన్ని లేకుండా మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో రెండు సార్లు ఫోటోలు తీయడం ఆన్లైన్లో అప్లోడ్ చేయడం బ్యాంక్ అకౌంట్‌లలో వేతనాలు వేయడం ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ ఉపాధి జాబ్ కార్డు అనుసంధానం చేయడం పేరు మీద పనిచేసే కూలీల సంఖ్యను కుదించే ప్రయత్నం చేస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం చేసిన పనికి నిధులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టిందని ఫలితంగా ఉపాధి పనికి పోతే వేతనాలు రావు అనే భయం కూలీలలో పెరిగిందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజా, జిల్లా కమిటీ సభ్యురాలు పెంట మల్ల సుకన్య, ఓగోటి పూలమ్మ, రెమిడాల బిక్షం, అందుగుల హనుమంతు, నాయకులు జటంగి సైదులు, మేతరి నాగరాజు, చౌకల పిచ్చయ్య, బొమ్మగాని చిన్న వెంకటయ్య, ఆదిమల్ల ఇందిరమ్మ, గురుజ నాగమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవం

● ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల సమర్పణ
● ప్రజలు సుభిక్షంగా ఉండాలి
● రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రజలు, నల్గొండ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండేలా నల్లగొండ జిల్లా ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వదించాలని, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవానికి ఆయన సతీమణి సబితతో కలిసి జమదగ్ని సమేత రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు.అంతేకాక ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కనగల్ మండలం దరవేశి పురం రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కల్యాణం నిర్వహించగా మంత్రి దంపతులు హాజరై కల్యాణం జరిపించారు. కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులందరికీ మంత్రి ఉచిత అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు కురిసి ప్రజలు పాడి, పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలయ ఈఓ జల్లపల్లి జయరామయ్య, ఉత్సవ కమిటీ చైర్మెన్ నగేష్, ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి, చిలకమర్రి శ్రవణ్‌కుమార్‌చారి,దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హత్య చేసిన నిందితున్ని బహిరంగంగా శిక్షించాలి



నవతెలంగాణ-చండూరు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో బాలికపై లైంగికదాడికి పాల్పడడంతో పాటు హత్య చేసిన నిందితున్ని బహిరంగంగా శిక్షించాలని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయగౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైస్‌మిల్లులలో తక్కువ వేతనాలకు ఇతరరాష్ట్రాల్లో ఉండే కార్మికులను తీసుకొచ్చి ఏలాంటి నిబంధనలు పాటించకుండా పరిచయం చేసుకుంటున్నా యాజమాన్యాలు అక్కడ ఏం జరిగినా పట్టించుకోని అధికారులు ప్రతి సంవత్సరం ఏదో ఒక ఘటన జరుగుతున్నా కఠినచర్యలు తీసుకోవడం లేదన్నారు.గతేడాది ఇటుకబట్టీలలో బాలికపై ఇదే రకమైన దుశ్చర్య జరిగిందని, అయినా అధికారులు, పోలీసు యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతో నిందితులకు భయం లేకుండా పోతుందన్నారు.ఇతర రాష్టాల నుండి కార్మికులను తీసుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన వివరాలు అధికారుల వద్ద, పోలీస్ సిబ్బంది వద్ద లేకపోవడం కూడా ఇలాంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నాయన్నారు. బాలిక కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైస్‌మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నల్లగొండ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నారాయణరెడ్డి

● స్వాగతం పలికిన పలువురు అధికారులు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా సి.నారాయణరెడ్డి ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు జిల్లా కలెక్టర్లను బదిలీ చేయగా జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న దాసరి హరిచందన బదిలీ అయ్యారు.ఆమె స్థానంలో నూతన జిల్లా కలెక్టర్‌గా సి నారాయణరెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న ఆయన ఆదివారం నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు.ముందుగా నల్లగొండ జిల్లాకు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీఓ రవి, స్థానిక తహసీల్దార్ శ్రీనివాసులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నూతన కలెక్టర్ నేరుగా కలెక్టర్ కార్యాలయనికి చేరుకోగానే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, కలెక్టరేట్ ఏఓ మోతిలాల్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.పదవి బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా నూతన కలెక్టర్ సి.నారాయణరెడ్డికి పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. నూతన కలెక్టర్‌కు స్వాగతం పలికిన వారిలో సమాచార శాఖ సహాయ సంచాలకులు యు వెంకటర్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ భూమయ్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మోతిలాల్, జిల్లా కలెక్టర్ సీసీలు ప్రసాద్, కర్నాకర్‌రెడ్డి ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-త్రిపురారం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి విద్య రోజులే బాగున్నాయని ఈ రోజుల్లో విద్యార్థులంతా ఒక్క దగ్గర కలుసుకునే తీరిక లేకుండా ఉన్నారు. అన్ని వారి సాదక బాదకాలు ఒకరి ఒకరితో పంచుకున్నారు ఈ సమ్మేళన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాండు రంగారావు ,సుబ్బారెడ్డి, కాజా మొహినుద్దీన్, లక్ష్మి, కాంతారావు, భూపాల్ రెడ్డి, విద్యార్థులు అల్లంపల్లి శ్రీకాంత్ బి శ్రీనివాస్ బి సైదులు డి సైదులు సిహెచ్ శ్రీనివాస్ కవిత పద్మ, నాగమణి, అఫీజా, భరత్, మట్టయ్య, భాస్కర్, నరసింహ చారి పాల్గొన్నారు.

వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలోని శ్రీ రుక్మిణి సత్యభామ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలులో భాగంగా ఆదివారం నాలుగవ రోజున యాగశాలలో సకలాభీష్ట సిద్ధి కొరకు శ్రీ లక్ష్మీనారాయణ ఇష్టి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.రుక్మిణి సత్యభామ శ్రీ వేణుగోపాల స్వామివారికి స్వర్ణ కవచాలు సమర్పించిన దాత శ్రీమాన్ చెనుమల్ల అశోక్ (డల్లాస్ అమెరికా) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెనుమల్ల అశోక్ దాతను ఆలయ అధ్యక్షులు డాక్టర్ బండారు కుశలయ్య, కమిటీ సభ్యులు, వేద పండితులు సన్మానించారు. రేపు సోమవారం జరగబోయే పూర్ణాహుతి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

త్యాగాలకు ప్రతీక.. నేడు బక్రీద్

● సామాజిక రుగ్మతలకు సమాధానం
● బక్రీద్ విశిష్టతలివే...



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

నిబద్ధత, విధేయత అనే పదాలకు అర్థమే కరువవుతున్న నేటి సమాజంలో ప్రజలకు చరిత్రలో వాటి విశిష్టతను తెలియచెప్పే సందర్భాలు కోకొల్లలుగా కనిపిస్తాయి. వీటిలో అత్యంత అరుదైన వాటిలో ఒకటైన ఈద్ ఉల్-అజహాగా పిలిచే బక్రీద్ పండుగ కూడా ఉంటుంది. ముఖ్యంగా ముస్లింల చరిత్రలో హద్దుల్లేని త్యాగనిరతికి, అనిర్వచనీయమైన దైవారాధనకు మారు రూపంగా నిలిచే ఓ అరుదైన ఘటనను నేటి తరానికి గుర్తు చేయాలంటే బక్రీద్ పండుగ సందర్భం తెలుసుకుని తీరాల్సిందే. ఈ ఘటన గొప్పతనం తెలిస్తే ఈ నాటి సమాజంలో మనం ఎదుర్కొంటున్న ఎన్నో రుగ్మతలకు సమాధానం కూడా ఇట్టే దొరుకుతుందనడం అతిశయోక్తి కాదు.

బక్రీద్ పండుగ చరిత్ర..

ముస్లింలకు దిశానిర్దేశం చేసేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్. ఇస్లాం క్యాలెండర్‌లోని బక్రీద్ మాసంలో 11వ రోజున ఈ పండగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆధునిక సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి జనవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ భూమండలానికి 80వేల మంది ప్రవక్తల్ని పంపినట్లు ముస్లింల ఆరాధ్యగ్రంథం దివ్యఖురాన్ చెబుతోంది. వారిలో ఒకరు ప్రవక్త హజరత్ ఇబ్రహీం. అల్లాహ్‌పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం గడపాలని మానవాళికి బోధిస్తున్న ప్రవక్తల్లోని విశ్వాసాన్ని కూడా గ్రహించేందుకు అల్లాహ్ అనేక పరీక్షలతో పరీక్షించేవారు. ఈ క్రమంలో ప్రవక్త ఇబ్రహీం అనేక పరీక్షల్లో తన విశ్వాసాన్ని నిరూపించినట్లు పవిత్ర ఖురాన్ పేర్కొంది.

చరిత్రలో అరుదైన త్యాగం...

తన ప్రవక్తలను అల్లాహ్ వివిధ సందర్భాల్లో భిన్న రూపాల్లో పరీక్షించేవారు. ఇదే క్రమంలో ప్రవక్త హజరత్ ఇబ్రహీం, ఆయన భార్య హాజీరాలకు వారి వృద్ధాప్యంలో సంతానప్రాప్తి కలిగింది. లేక లేక జన్మించిన కుమారుడు ఇస్మాయిల్‌ను వృద్ధ దంపతులు అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో ఒక రోజు రాత్రి ఇబ్రహీం తమ కుమారుడు ఇస్మాయిల్‌ను అల్లాహ్‌పేర బలిదానం చేస్తున్నట్లు కలగంటారు. దీంతో అల్లాహ్ తన కుమారుడిని బలిదానం కోరుకుంటున్నారని గ్రహించిన ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్‌ను బలిదానం (ఖుర్బానీ) ఇచ్చేందుకు సిద్ధపడతారు. తండ్రి అంతరంగాన్ని గమనించిన కుమారుడు ఇస్మాయిల్ కూడా అల్లాహ్ మార్గంలో బలయ్యేందుకు సిద్ధపడ్డారు.బలిచ్చే సమయంలో పుత్రవాత్సల్యం అడ్డువస్తే. తనకు బలి ఇవ్వకుండా తన తండ్రి వెనకడుగు వేస్తే, అల్లాహ్‌తో విశ్వాసఘాతకుడిగా నిలవకుండా, కళ్లకు గంతలతో తనను బలి ఇవ్వమంటూ తండ్రికి సూచిస్తారు. ఆ మేరకు అల్లాహ్ నామస్మరణతో తన కుమారుడిని బలి ఇచ్చేందుకు గొంతుపై కత్తిపెట్టిన క్షణంలో త్యాగ నిరతికి మెచ్చిన అల్లాహ్ ఆఖరు క్షణంలో అల్లాహ్ ఇస్మాయిల్‌ను తప్పించి అదే స్థానంలో ఒక దుంబా (పొట్టేలు) ను ప్రత్యక్షం చేస్తారు. దీంతో పొట్టేలు గొంతు తెగి అల్లాహ్ మార్గంలో అది ఖుర్బాన్ అవుతుంది. ఇబ్రహీం త్యాగనిరతిని మెచ్చిన అల్లాహ్ ఆరోజు నుంచి ఈదుల్ అజ్ హా (బక్రీద్) పండగ రోజు జంతు బలి ఇవ్వాలనీ, ఈ విధానాన్ని ప్రళయం వరకు కొనసాగించాలని నిర్దేశించినట్లు ఇస్లాం చెబుతోంది.

ఆధునిక సమాజంలో...

అలా ఇబ్రహీం ప్రవక్త, ఆయన కుమారుడు ఇస్మాయిల్ ప్రాణత్యాగానికి సిద్ధపడిన రోజు ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు నేటికీ బక్రీద్ పండుగ జరుపుకుని వారి త్యాగాలను గుర్తు చేసుకుంటుంటారు. త్యాగానికి గుర్తుగా తాము అల్లారు ముద్దుగా పెంచుకున్న మేకలు, పొట్టేళ్లను బలి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. అలా తాము ఎంతో ఆత్మీయంగా పెంచుకున్న మూగజీవాలను బలివ్వాల్సిన వచ్చే సందర్భంలో త్యాగం విలువ అర్థమవుతుందని, ఇది భవిష్యత్ జీవితానికీ మార్గదర్శనం చేస్తుందని ముస్లింల నమ్మకం. అందుకే శతాబ్దాలుగా బక్రీద్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో చేసుకున్న తర్వాత ఈ బలిదానం చేస్తారు. తద్వారా మానవ జీవితంలో త్యాగనిరతికి ఉన్న ప్రత్యేకతను గుర్తు చేసుకుంటుంటారు.

బక్రీద్ మాసంలో హజ్ యాత్ర...

ముస్లిం సంవత్సరాది ప్రకారం హిజ్రీ శకం 9వ సంవత్సరంలో హజ్ యాత్ర విధిగా మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటివరకూ సౌదీ అరేబియాలోని మక్కాకు ఈ యాత్ర ఏటా సాగుతోంది. అప్పుడప్పుడూ అవాంతరాలు ఎదురైనా హజ్ యాత్రకు పెద్దగా ఆంటకాలు కలుగలేదు. ఈ ఏడాది కరోనా విజృంభణ కొనసాగుతున్నందున విదేశీయులను సౌదీ ప్రభుత్వం అనుమతించలేదు. స్వదేశీ యాత్రికులతో భౌతిక దూరం, ఇతర నిబంధనలు, పలు జాగ్రత్తలతో కొనసాగిన హజ్ యాత్ర నిన్న ముగిసింది. స్థానిక కాలమానం ప్రకారం గల్ఫ్ దేశాల్లో బక్రీద్ పండుగ ఆదివారం జరుపుకుంటుండగా.. భారత్ లో మాత్రం (సోమవారం) బక్రీద్ వేడుకలు జరగనున్నాయి.

కాంగ్రెస్ బొంగోనిచెర్వు నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని బొంగోనిచెరువు గ్రామ నూతన కాంగ్రెస్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.చిట్యాల కాంగ్రెస్ మండలకమిటీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షులుగా కందాటి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సురుగురి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కట్ట ఆశయ్య ప్రధాన కార్యదర్శిగా బండారు శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారిగా సామా ప్రవీణ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గండమల్ల భిక్షపతి, కొలను బుచ్చిరెడ్డి, సామిడి ప్రవీణ్‌రెడ్డి, కందాటి నర్సిరెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, అద్దెల లింగారెడ్డి, సామిడి సాయి కృష్ణారెడ్డి ,తీగల శ్రీధర్‌రెడ్డి, పాటి అశోక్‌రెడ్డి,, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, సామ జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీలో ఏడవ వార్డుకు చెందిన పాల లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆదివారం మృతురాలి కుమారులు యాదయ్య, నర్సింహ, చంద్రయ్యలను కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బోడ స్వామి పరామర్శించి, సానుభూతిని తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబానికి ఆయన రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బోడ శ్రీనివాస్, పోకల దామోదర్, పాల సూరయ్య, బోలుగూరి యాదయ్య, కారింగ్ మహేష్, పాల రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం చేసిన ఆటో యూనియన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వేంబాయి గ్రామానికి చెందిన ఎస్‌కె.ఇబ్రహీం ఇటీవల మృతి చెందాడు. దీంతో చిట్యాల- మునుగోడు ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయాన్ని ఆదివారం మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు. మృతుడి కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ అధ్యక్షుడు చిరగోని నర్సింహ్మ, ఉపాధ్యాక్షుడు బత్తుల నర్సింహా, కోశాధికారి బత్తుల జనార్దన్, ప్రధానకార్యదర్శి దొడ్డి శ్యామ్, సభ్యులు బత్తుల వెంకన్న, ఇంద్రాల రాము. ఖలీల్ పాల్గొన్నారు.

హాస్టల్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని ప్రభుత్వ బాలుర హాస్టల్ అడ్మిషన్లకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ హాస్టల్ వార్డెన్ ఏ. నర్సింగరాజు ఆదివారం ఒక ప్రకనటనలో తెలిపారు.3వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల విద్యార్థులు హాస్టల్లో అడ్మిషన్ కోసం ఈ నెల 31వ తేదీ లోపున దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.దరఖాస్తుదారులు తమ ఆదాయ, కుల, బోనఫైడ్, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 8121481255లో సంప్రదించాలని తెలిపారు.

సమాజ సేవే దేశసేవ

● జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

సమాజంలోని అభాగ్యులకు అనాథలకు నిరాశ్రయులకు సేవ చేస్తే అది దేశానికి సేవ చేసినట్లు అవుతుందని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునిర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా మిర్యాలగూడలోని కైరెలి పాఠశాలలో ఆదివారం జరిగిన జనయేత్రి ఫౌండేషన్ జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యా, వైద్యం నిరుపేదలకు అందాలన్నా లక్ష్యంతో రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన జనయేత్రి ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, షీ టీం ఏఎస్ఐ సబితా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా వినపర్తి శ్రీనివాస్, ఆలిండియా యాక్టివ్ ఎన్జీవోస్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ ఎండి ఆరిఫుద్దీన్, మదియా, వరలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నల్లగొండ జిల్లా జనయేత్రి ఫౌండేషన్ నూతన అధ్యక్షులుగా తుమ్మడం గ్రామానికి చెందిన ఏఎస్ఐ పల్లె కిషోర్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బాలాజీ నాయక్ , కైరేలి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హైమద్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర స్టీరింగ్ కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులుగా గాదె నరసింహ, దయాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి జజాల కృష్ణ, కోట సైదులు, కంచర్ల ఏకాంబర చారి, ఉదయ్ కిరణ్, అంజాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి భాష, విష్ణు, ఎస్ కే సైదా, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-చండూరు



2023 శాసనసభ ఎన్నికలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశంగౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వృద్ధులకు రూ.4000, వికలాంగులకు రూ.6000 చొప్పున పెన్షన్ పెంచి వంద రోజులు అమలు చేస్తామని ఆశపెట్టి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఆరునెలలు గడిచిన పాదపద్ధతిలోనే రూ.2016 ఇవ్వడం సరికాదన్నారు. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి మాట నిలబెట్టుకోవాలన్నారు. కౌలురైతులకు వాన కాలం నుంచి రైతుభరోసా అమలు చేయాలన్నారు.పంటల బీమా పథకం రైతాంగానికి ఉపయోగపడే విధంగా బీమా ప్రీమియాన్ని ప్రభుత్వం భరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆగస్టులోపు రూ.2 లక్షల లోపు ఉన్న రుణాలు వెంటనే రుణమాఫీ చేసి తీరాలన్నారు.ధరణి సమస్యలు పరిష్కరించాలన్నారు.ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగానే ధాన్యానికి ఇతరపంటలకు బోనస్ ఇవ్వాలని కోరారు. రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి, రుణ సౌకర్యం కల్పించాలన్నారు.

ఘనంగా వాసవి మాతా వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టణంలోని సాగర్‌రోడ్‌లో ఉన్న కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం వాసవి మాత వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి అష్టలక్ష్మి, సహిత వాసవి మాత విగ్రహాలకు అభిషేకాలు, యజ్ఞం, హెూమం వ్రతాలు, వంటి కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అక్కడికి హాజరైనటువంటి భక్తులకు అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ఊరే జనార్దన్, ధనమ్మ, రాచమల్ల నరసింహ, భారతమ్మ, చెరటిపల్లి బుచ్చి రాములు, సుజాత, తోట నరసింహ, ఝాన్సీ ,ప్రధాన కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, కోశాధికారి చందా ధనంజయ అర్చకులు నాగార్జున శర్మ నవీన్ చారి, నాని భక్తులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో స్థానిక ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యే మందుల సామేలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శాలిగౌరారం ప్రాజెక్టు నీటిని తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ,ఎంపీ మాట్లాడుతూ శాలిగౌరారం ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేశామన్నారు. రైతులు పండించే ప్రతి పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం గిట్టుబాటు ధర కట్టిస్తుందన్నారు.శాలిగౌరారం ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

నిధులు మంజూరు చేయాలి

● సీఎంను కలిసిన బాలునాయక్



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైద్రాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. దేవరకొండ పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఆయన వెంట నల్గొండ డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



మండల పరిధిలోని యండ్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థు లందరూ ఆత్మకూర్ ఎస్ మండలం నెమ్మికల్ వద్ద గల దండు మైసమ్మ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా జరుపుకున్నారు.పాధర్స్ డే రోజున పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై కుటుంబ సమేతంగా కలిసి అలనాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ రోజంతా సరదాగా గడిపారు. అలనాటి గురువులైన రాఘవరెడ్డి, సులోచన, వెంకటేశ్వర్లు, సురేందర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, సీతారాముల సార్ తనయుడు జనార్దన్ చారిలను ఘనంగా సన్మానించారు.

'దాతల సహకారం అభినందనీయం'

నవతెలంగాణ-కోదాడరూరల్



క్రీడాకారులకు దాతల సహకారం అభినంద నీయమని ఎడమ కాలువ మాజీ చైర్మెన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడమైదానంలో గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న ఉచిత వాలీబాల్ క్రీడ శిక్షణా శిబిరం ముగింపు సమావేశానికి విచ్చేసి మాట్లాడారు. క్రీడాకారులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. భవిష్యత్తులో క్రీడాకారులకు క్రీడామైదానాల సౌకర్యాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీం షరీఫ్ అధ్యక్షతన వహించిన కార్యక్రమంలోఎస్కే ఆదం, చెరకు అశోక్, నిరంజన్ రెడ్డి, కాజా భాయ్, విష్ణువర్ధన్ రావు, మందా శ్రీను, రాజు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, రామిశెట్టి రంగా, వ్యాయామ ఉపాధ్యాయులు కొండలు, రంగారావు, రవి, క్రీడాకారుడు పాల్గొన్నారు.

ఆక్రమణలో మున్సిపాలిటీ స్థలాలు

- నోరు మెదపని పాలకవర్గం
- అన్యాక్రాంతం అవుతున్న లేఅవుట్ స్థలాలు, మున్సిపాలిటీ స్థలాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో మునిసిపాలిటీకి చెందిన స్థలాలు, లేఅవుట్ స్థలాలు రోజురోజుకు ఆక్రమణకు గురవుతున్నాయి. ఇంత జరుగుతున్నా.. మునిసిపాలిటీలో పాలకవర్గం నిద్రావస్థలో ఉందని, పలువురు అధికారులు ఆక్రమణదారులకు సహకారం అందిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. మాయం అవుతున్న స్థలాల తాలూకు వాటి రికార్డులు కూడా మాయం అవుతుండటం మరియు రికార్డులలో మార్పులు చేర్పులు చేయటం రికార్డుల నుంచి తొలగించటం తరచుగా జరుగుతోంది. గతంలో ఉత్తంకుమార్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో ఆక్రమణలు మరియు లేఅవుట్ల విషయంపై విచారణ జరపాలని జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. మునిసిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై గతంలో రాష్ట్రస్థాయి ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదులు వెళ్ళగా వారు వచ్చి తూతూ మంత్రంగా విచారణ జరిపి నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై స్థానికులు పలువురు స్పందిస్తూ.. మున్సిపాలిటీ అధికారులు రాజకీయ నాయకుల మాట వింటే సరిపోతుందన్న దృక్పథంతో ప్రవర్తిస్తున్నారని, ఇటీవల పట్టణంలోని పీర్ల కొట్టం వీధి కూడలి నందు కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థలం ఆక్రమణకు గురైంది. అయినా అధికారులు చోద్యం చూస్తున్నారని వాపోతున్నారు. ఈ స్థలం హుజూర్‌నగర్ పట్టణం గ్రామపంచాయతీగా ఉన్నప్పటినుండే గ్రామపంచాయతీ పరిధిలో ఉంది. గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మాణం చేసి 13-20 నెంబర్ గా స్థలాన్ని నమోదు చేశారు. ఆ స్థలంలో 34 ఏండ్ల క్రితమే మంచినీటి ట్యాంక్ నిర్మాణం కూడా చేపట్టారు. 2018లో ట్యాంకును కూల్చిన తదుపరి ఈ స్థలంపై అక్రమార్కుల కన్నుబడింది. మున్సిపల్ రెవెన్యూ అధికారులతో కలిసి



తప్పుడు ధృవపత్రాలతో అప్పటి తాసిల్దారును తప్పుదోవ పట్టించి మునిసిపాలిటీ రికార్డులలో నమోదైన స్థలం 13-20 నెంబర్‌పై పహని పొందారు. దీంతో కనకదుర్గ యూత్ సమాజం వారు అప్పటి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. తదుపరి ఎమ్మెల్యేకు, కలెక్టర్‌లకు కూడా వినతిపత్రం సమర్పించారు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది. ఆక్రమణ దారులు మున్సిపాలిటీ పాలకవర్గం సిబ్బంది సాక్షిగా స్థలాన్ని తమ పేరు మీద మార్పించి ఈ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి రెండు గదుల నిర్మాణం చేశారు. ఇదొక్కటే కాకుండా సాయిబాబా టాకీస్ పక్కన మునిసిపాలిటీకిచ్చిన 5 వేల గజాల స్థలం వివాదంలో చిక్కుకున్నది. ఈ స్థలంలో కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం కేటాయించారు. తదుపరి మంత్రి జగదీశ్వర్ రెడ్డి మరియు శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు మున్సిపాలిటీ పాలకవర్గం కలసి శంకుస్థాపనలు చేసి శంకుస్థాపన శిలాఫలకాలు కూడా వేశారు. అయినప్పటికీ ప్రస్తుతం ఆ స్థలం ఇవ్వలేదని గతంలో లేఅవుట్ స్థలంగా ఇచ్చిన యజమాని ఈ ప్రాంతంలో స్థలానికి అత్యధికంగా రేటు పలకడంతో తిరిగి దీనిని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో కొంతమంది నాయకులు అండదండలతో ఎదురు తిరగడంతో ప్రస్తుతం కోర్టులో పెండింగ్లో ఉంది. అలాగే ఎన్జీవోస్ కాలనీ కొత్త బస్టాండ్ ఎదురుగా ఎస్ఎస్సీ కాలువ పక్కన ఉన్న మరో మున్సిపాలిటీ స్థలం ఇవే కాకుండా అనేక ఇతర స్థలాలు ఆక్రమణకు గురై ఉన్నాయి. పట్టణంలో మునిసిపాలిటీకి సుమారు 60 వేలకు పైగా గజాలు ఉండగా ప్రస్తుతం పదివేల గజాల స్థలాలు ఆక్రమణలకు గురైనట్టు ఆరోపణలున్నాయి. మరికొన్ని కోర్టు కేసులలో పెండింగ్ ఉన్నాయి. ఇప్పటికైనా రాష్ట్రస్థాయి మున్సిపాలిటీ అధికారులు రంగంలోకి దిగి మొత్తం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థలాల వివరాలు వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు రికార్డులను సేకరించి ఆ స్థలాలు అన్నిటికీ పటిష్టమైనటువంటి భద్రత ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం: కమిషనర్ శ్రీనివాసరెడ్డి

స్థలాల ఆక్రమణ విషయంపై కమిషనర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఆక్రమణకు గురైన లేఅవుట్ స్థలాల విషయంలో తాము కఠినంగా వ్యవహరిస్తామని, మునిసిపాలిటీ స్థలాలు ఎవరు ఆక్రమణలు చేసినా వారిపై విచారణ జరిపి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్థలాలకు రక్షణ కల్పిస్తామన్నారు.

నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన యోధుడు నర్సిరెడ్డి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజా సమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన యోధుడు కడియం నర్సిరెడ్డి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కడియం నర్సిరెడ్డి పార్థీవ దేహంపై పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. ఉమ్మడి కొత్తగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) నిర్మాణాన్ని విస్తరించడంలో, ఉద్యమాన్ని కాపాడడంలో నర్సిరెడ్డి పాత్ర మరువలేనిదని అన్నారు. ఎర్రజెండా బాటలో నడుస్తూ ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. గ్రామంలో పార్టీ నాయకుల మీద శత్రువుల దాడులను నిర్బంధాలను ఎదుర్కొంటూ, ఎన్నో కేసులు పెట్టినా కుటుంబాన్ని ఇబ్బందుల పాలు చేసినా ఎర్రజెండాను విడవలేదని అన్నారు. గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ సర్పంచ్ గెలిపించడంలో కీలకపాత్ర పోషించి గ్రామ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం నిర్వహించాడని అన్నారు. రాజకీయ విలువలకు తిలోదకాలిస్తూ పూటకో పార్టీ మారుతున్న నేటి పరిస్థితుల్లో చిన్నతనం నుండి సీపీఐ(ఎం)లో కడవరకు కొనసాగడం హర్షనీయమని అన్నారు. కడియం నర్సిరెడ్డి మృతికి పార్టీ జిల్లా కమిటీ పక్షాన వారి కుటుంబానికి సంతాపం సానుభూతి తెలిపారు. కడియం నర్సిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ రంగాపురం మాజీ సర్పంచ్ బోయిళ్ళ జ్యోతి అర్జున్ నవీన్ గుండు నరసయ్య అప్పయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఈషారెడ్డి మెమోరియల్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన సంకేపల్లి ఈషారెడ్డి మెమోరియల్ హల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు మందుల సామెల్ మరియు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి హాజరై పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల కోసం వారి సౌకర్యం కోసం దాతలు ముందుకు వచ్చి తమ వంతు గా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సంకేపల్లి ఈశారెడ్డి కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మీలాల్ ,మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, కందుకూరు లక్ష్మయ్య, ఎచ్ఎం, దామెర శ్రీనివాస్ పాల్గొన్నారు.

వృద్ధులకు చేతికర్రలు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-మునగాల



వాసవీ క్లబ్ కేసిజిఎఫ్ ఫ్యామిలీ స్టార్ ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు చేతి కర్రలు పండ్లు పంపిణీ చేశారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మల్టిపుల్ మిత్తింటి శారద ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంనంతరం విద్యార్థులకు స్టేషనరీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు, నేత్ర అవయవ దాన పత్రాలు సేకరణ, దేవాలయంలో సేవా కార్యక్రమాలు, పోలీస్ స్టేషన్లో పోలీసులకు మాస్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ గుండా సుధా మాధురి ఐపిసి గుండా ఉపేందర్ సోమపద్మ, వనమా అనురాధ, బిక్కుమల్ల లక్ష్మి వాసవి క్లబ్ మునగాల మండల అధ్యక్షులు మణికంఠ కుమార్, తోట రమాదేవి, దేవరశెట్టి శ్వేత, చిల్లంచర్ల సమత, అరవపల్లి ప్రవీణ్, కందిబండ సంతోష్, వంగవీటి వెంకట గురుమూర్తి, కందిబండ సత్యనారాయణ, పివిడి ప్రసాద్, వాస శ్రీనివాసరావు పెనుగొండ వెంకట చలపతి గన్నవరపు వెంకన్న చక్క కిషోర్, నాగరాజు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

బక్రీద్ పండగ ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సెలవు ఉండడంతో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి దరఖాస్తులు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు రావొద్దని ఆమె తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

- 5 తులాల బంగారం, వెండి వస్తువులు అపహరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల



తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన పట్టణంలోని కనకదుర్గమ్మ గుడి వద్ద గల ఇంట్లో ఆదివారం చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్సై ఏ రవీంద్ర నాయక్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్లలోని కనకదుర్గమ్మ గుడి వద్ద సొంతంగా ఇల్లు కలిగిన బుర్రి అప్పయ్య(31) అను వ్యక్తి ఈ నెల 12న తన ఇంటికి తాళం వేసి అత్తగారింటికి వెళ్లి తిరిగి ఆదివారం మధ్యాహ్నం 12:00 గంటలకు వచ్చి చూడగా అతను ఊరు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని దొంగలు తన ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న సుమారు 5 తులాల బంగారు వస్తువులు, వెండి సామాగ్రి మరియు ఒక టీవీ, ఒక హోమ్ థియేటర్‌ను దొంగిలించుకొని వెళ్ళినారు. అట్టివాటి విలువ మొత్తం రూ.1,80,000 ఉంటుందని తెలిపారు. బాధితుడు బుర్రి అప్పయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

జానకినగర్ తండా..

సమస్యలతో సతమతం



- ఓ పక్క తాగునీటి ఎద్దడి.. మరోపక్క చెరువులను తలపిస్తున్న వీధులు
- పొంచి ఉన్న విషజ్వరాలు

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని జానకినగర్ తండా గ్రామంలో గత కొంత కాలంగా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. గత కొంత కాలంగా తీవ్ర తాగునీటి ఎద్దడి ఎదుర్కొన్న గ్రామ ప్రజలకు ఇటీవల కురిసిన వర్షాలతో గ్రామ వీధులు చెరువులను తలపించేలా నీరు నిండిపోయింది. దీనిపై గ్రామస్తులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ.. వేసవికాలంలో తాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, వర్షాకాలం ప్రారంభం కావడంతో ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో వర్షాలు విస్తారంగా పడడంతో వీధుల్లో వర్షపు నీళ్లు ఎటూ వెళ్లకుండా నిల్వ ఉండడంతో దోమలు, ఈగలు ప్రభలి గ్రామంలో విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై జానకి నగర్ తండా నివాసి జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బట్టు అమ్మనాయక్ స్పందించి మండల స్థాయి అధికారులకు తెలియపరచగా.. మండల పంచాయతీ ఏఈ లక్ష్మారెడ్డి ఎంపీడీవో గిరిబాబు ఎంపిఓ ఇబ్రహీం గ్రామాన్ని సందర్శించి నిల్వ ఉన్న నీళ్లను బయటికి పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలపగా ప్రజలు వీధిలైట్లు లేవని రాత్రి సమయంలో లైట్లు వెలగడం లేదని పారిశుద్ధ్య కార్మికులు బజార్లను పరిశుభ్రం చేయడంలో విఫలం అవుతున్నారని పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్‌కు ఎన్నిసార్లు సమస్యలు తెలియజేసినప్పటికీ తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారని తెలియజేయడంతో వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అమ్మనాయక్



మాట్లాడుతూ ఈ విషయాన్ని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి వివరించి నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

'ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లపై దాడులను ఆపివేయాలి'



నవతెలంగాణ-అర్వపల్లి

ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లపై జరుగుతున్న ఎన్ఎంసి దాడులను ప్రభుత్వం వెంటనే ఆపివేయాలని సూర్యాపేట జిల్లా ఆర్గనైజర్ డాక్టర్ జేరిపోతు లక్ష్మణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మద్దెల రవి అధ్యక్షతన పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ తుంగతుర్తి జోనల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులుగా ఎన్ఎంసీ మీన వైద్యులపై దాడులు చేస్తూ నకిలీ డాక్టర్స్‌గా ముద్ర వేస్తూ ఆర్ఎంపి పీఎంపీ వ్యవస్థను మొత్తం సమూలంగా రద్దు చేసే ఆలోచనతో చట్టపరమైన కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపి ఎంపీలను గ్రామీణ వైద్యుల గుర్తించి ఐడి కార్డులను అందజేయాలన్నారు. గతంలో కమ్యూనిటీ పారామెడికల్ సిబ్బందికి ప్రభుత్వ శిక్షణ ఇప్పించారని అన్నారు. గ్రామాల్లో ప్రాథమిక వైద్య సేవలను అందజేస్తున్నామని అత్యవసర సమయంలో వైద్యసేవ అందజేస్తున్న తమపై ఎన్ఎంసీ దాడులను నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఐడి కార్డులు అందజేసి వెంటనే దాడులను పూర్తిగా నిలిపేయాలని అన్నారు. ఎంపీపీ ఎంపీలకు ప్రత్యేక శిక్షణలను అందజేయాలన్నారు. గ్రామీణ వైద్యులు పులుసు శేఖర్, బాసాని లక్ష్మణ్, కడెం వీరయ్య, కామేశ్వరరావు పప్పుల వెంకన్న, జె.నాగరాజు, వెంకటేశ్వర్లు, యాదగిరి, తంగెళ్ళ వెంకన్న, కె.వెంకటేశ్వర్లు, జి.వెంకన్న, వెంకట నారాయణ, అంజయ్య, గుర్రం నరేష్ పాల్గొన్నారు.

హామీల అమలుకు పోరాటాలకు సిద్ధం కండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్లో తుంగతుర్తి నియోజకవర్గ పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయని ఆశపడ్డ మోడీకి తను అనుసరించిన నిరంకుశ విధానాల ఫలితంగా బంగపాటు తప్పలేదన్నారు. సుదీర్ఘకాలం జరిగిన రైతాంగ పోరాటం, మోడీ అనుసరించిన అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమి చేసిన పోరాటాల ఫలితంగా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి తగిన శాస్తి జరిగిందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాలు సరిపడా అందుబాటులో ఉంచాలని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని అన్నారు. ఆగస్టు 15 వరకు అమలు చేస్తానన్న రెండు లక్షల రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. గ్రామాలలో అనేకమంది పేదలు రేషన్ కార్డులు లేక ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేయాలని,రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు యాకలక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, మండల కార్యదర్శులు వజ్జె శ్రీనివాస్, కల్లేపల్లి భాస్కర్ నాయకులు అంతయ్య, దేవరకొండ యాదగిరి, గడ్డం ఎల్లయ్య, సావిత్ర, వసంత, జానయ్య, గుడిపాటి వెంకులు, గోవిందా చారి, ఉప్పల సోమయ్య, బ్రహ్మాచారి, మీనయ్య, నాగయ్య పాల్గొన్నారు.



అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేద్దాం

- జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లాకు ఏడవ కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్.ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల కు నూతన కలెక్టర్గా పదవి బాధ్యతలు చేపట్టారు. తేజస్ నందలాల్ పవర్. కలెక్టరేట్‌లోని అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు కలెక్టర్‌కి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు అందేలా కృషి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మనందరం పనిచేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. 2018 ఐఎఎస్ బ్యాచ్కు చెందిన కలెక్టర్ తేజ సునందలాల్ పవార్ స్వస్థలం బీహార్ జిల్లాకు చెందినవారు. మహబూబ్నగర్‌లో అసిస్టెంట్ కలెక్టర్గా, అదనపు కలెక్టర్‌గా పని చేశారు. కామారెడ్డి జిల్లాలో అదనపు కలెక్టర్గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం వనపర్తి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించి బదిలీపై సూర్యాపేట కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, ఏవో సుదర్శన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్‌ని మర్యాదపూరంగా కలిసిన మున్సిపల్ కమిషనర్

నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తేజస్ నంద్‌లాల్ పవార్‌ను ఆదివారం మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసు, ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యతో పాటు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ

- త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థిని వీరంరెడ్డి చందనకు ఐసెట్‌లో 62వ ర్యాంకు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాలలో సాధారణ విద్యతో పాటూ పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని విద్యాసంస్థల చైర్ పర్సన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఐసెట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని వీరాంరెడ్డి సాయి చందన రాష్ట్రస్థాయిలో 62వ ర్యాంకు సాధించడం పట్ల ఆ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. గతంలో కూడా కళాశాల నుండి పీజీ, బీఈడీతో పాటు ఇతర కోర్సుల్లో ఉద్యోగాల ఎంపికలో అనేక మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి ఉన్నత లక్ష్యాలకు ఎదిగారన్నారు. చందనకు ఉన్నత విద్యలకు కళాశాల పక్షాన పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శివ, అధ్యాపకులు కాషాయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, సాజిద్ పాల్గొన్నారు.

తొలిదశ ఉద్యమకారులను ఆదుకోవాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో 1969నాటి తొలి దశ ఉద్యమకారులను ఆదుకోవాలని తొలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకుల అత్యవసర సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ అధ్యక్షతన పెన్ష నర్స్ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జరిగిన ఉద్యమాలు అన్నింటిలో 1969 తొలిదశ తెలంగాణ ఉద్యమం కీలకమైంది అన్నారు. ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిందన్నారు. తొలి ఉద్యమంలో 369 మంది ఉద్యమకారులు పోలీస్ తూటాలకు బలయ్యారన్నారు. ఆనాటి విద్యార్థులు ఉద్యమంలో పాల్గొని ఒక విద్యా సంవత్సరం నష్టపోయారన్నారు. ఉద్యోగాలు రాక అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలలో పాల్గొని నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తొలిదశ ఉద్యమకారులను గుర్తించి వారికి పెన్షన్లను మంజూరు చేయాలని 250 గజాల స్థలాన్ని ఉచితంగా ఇవ్వాలని ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొలి దశ ఉద్యమకారుల సంఘం నాయకులు పట్టణ అధ్యక్షులు ముత్తినేని వెంకటేశ్వరరావు విశ్వేశ్వరరావు మారం సంతోష్ రెడ్డి ఉపాధ్యక్షులు వనం చంద్రమౌళి కత్రం సీతారాం రెడ్డి కే మోహన్ రావు సుభద్రారెడ్డి సాహెబ్ విశ్వేశ్వరరావు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువకులు స్వయంఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

యువకులు స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందడం మంచి పరిణామమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు.ఆదివారం మున్సిపాలిటీపరిధిలోని లక్కారం స్టేజీ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన ఎల్లప్ప ఏసీలాడ్జిని ఆయన ప్రారం భించి మాట్లాడారు.హైదరాబాద్‌కు సమీ పంలో ఉన్న చౌటుప్పల్ దినదినం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నందున హోటల్స్‌తో పాటు లాడ్జిల ఏర్పాటు



అవసరమన్నారు. లాడ్జి నిర్వాహకుడు గట్టు జానయ్యను అభినందించారు.ఈ కార్యక్రమంలో గట్టు ఎల్లప్ప, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మెన్ బొబ్బిళ్ల మురళి, చెరుకు లింగస్వామిగౌడ్, కానుగు శేఖర్ పాల్గొన్నారు.

ఇమామ్‌లకు జీతభత్యాలు విడుదల చేయడం హర్షణీయం

నవతెలంగాణ-రామన్నపేట

బక్రీద్ పండుగను పురస్కరించుకొని రాష్ట్రంలోని ఇమామ్, హాజీలకు జీతాలు విడుదల చేయడం హర్షణీయమని టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర వైస్‌చైర్మెన్ మహ్మద్ జమీరుద్దీన్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మే 24 వరకు 14,79,35,000 రూపాయల బకాయిలను తెలంగాణ చైర్మెన్ అసదుల్లా హుస్సేన్ విడుదల చేశారన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వ సలహాదారులు సభ్యులు మొహమ్మద్ షబ్బీర్‌అలీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రాజపేట

సీనియర్ జర్నలిస్ట్ తిప్పారం కనకయ్య మాతృమూర్తి తిప్పారం పార్వతమ్మ ఇటీవల మరణించగా శనివారం బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, జర్నలిస్టు సంఘ నేతలు చీర మహిపాల్, మీస వెంకటేశంలతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పేదరికాన్ని సైతం లెక్కచేయకుండా తాను



నమ్ముకున్న జర్నలిజం ద్వారా సమాజహితం కోసం పాటుపడుతున్న కనకయ్య కుటుంబానికి రాష్ట్ర బీసీ సంక్షేమసంఘం, జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలు అండగా ఉంటాయన్నారు.

మృతురాలు కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మరణించిన యువతి కోటగిరి వాసవి దశదిన కర్మకు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, గాదెపాక యదగిరి. చిన్ని భిక్షపతి, కోటగిరి చందు పాల్గొన్నారు.

ఆర్‌కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ ఆర్‌కె హాస్పిటల్, చావా ఫౌండేషన్లు సంయుక్తంగా తుర్కపల్లి మండలం లోని పెద్దతండాలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కె హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్ మాట్లాడుతూ పల్లెపల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు



తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా ఆర్‌కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 199 ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ శిబిరంలో బీపీ, షుగర్,ఎముకలకు సంబంధించి బీఎండీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బాబు, ఆర్కే హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



కాశీ అన్నపూర్ణ పాల సంఘం చైర్మెన్‌గా బండ మల్లేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం రాఘవాపురం గ్రామ నర్మల్ మదర్ డెయిరీ కాశీ అన్నపూర్ణ చైర్మెన్‌గా బండ మల్లేశ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తి కొరకు తనవంతు కృషి చేస్తానన్నారు.పాడి రైతుల అభివృద్ధి కొరకు పని చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు పరిదే సంతోష్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కరికె మల్లేశ్, మల్లారి నర్సింహులు, గవ్వల సాయి మల్లయ్య, మేకల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టుభద్రుల ఎమ్మెల్యేగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను ఆదివారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేష్‌పైలెట్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.పలు విషయాలపై చర్చించగా త్వరలో మండల కేంద్రానికి వచ్చి పలు సమస్యల గురించి మాట్లాడతానన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, అమరేందర్‌గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



పాముకుంట హైస్కూల్ గెజిటెడ్ హెచ్‌ఎంగా చందారమేశ్‌గుప్తా

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పాముకుంట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా చందా రమేష్‌గుప్తా నియమితులయ్యారు.శనివారం పదోన్నతిపై కొండమడుగు ఉన్నత పాఠశాల నుండి పాముకుంట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బదిలీ అయినట్లు తెలిపారు. అందరి సహకారంతో పాఠశాలలకు వస్తున్న విద్యార్థులకు లక్ష్యం నెరవేరే విధంగా తోటి ఉపాధ్యాయులతో కలిసి కృషి చేయనున్నట్లు చందా రమేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, రాజపేట మండల జర్నలిస్టుల పోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ చందా రమేశ్‌గుప్తాను అభినందించారు.

ప్రజాసంపదను దోపిడీశక్తులకు కట్టబెడుతున్న బీజేపీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సహజ సంపాదనను ప్రజలకు సమపాలనలో పంచకుండా దోపిడీ శక్తులకు కట్టబెడుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు.ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 15,16వ తేదీల్లో భువనగిరిలోని వైఎస్సార్ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న రాజకీయ శిక్షణా తరగతులలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాటాడారు.దేశవ్యాప్తంగా వెనుకబడిన తరగతుల జనగణనను చేపట్టడం ద్వారా జనగణన చేయడంలో బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదన్నారు.10 సంవత్సరాల కాలం నుండి నిర్లక్ష్యం చేస్తున్నదని, ఈ కాలంలో జరిగిన దేశవ్యాప్త ఎన్నికల్లో దేశ ప్రధానిగా ఉన్న నరేంద్రమోడీ మాటలు ప్రజలు సంపూర్ణంగా నమ్మలేదన్నారు.నమ్మక సంపూర్ణమైన మద్దతు ఇవ్వలేదని బీజేపీ,దాని అనుబంధ సంఘాలు సంఘ్ పరివార్ ఆలోచన మేరకే బీజేపీ తన విధానాలను అవలంబిస్తూ పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు.మతోన్మాద విధానాలను అవలంబిస్తూ దేశ ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ దేశంలో అనేక అల్లర్లకు, దాడులకు పూనుకున్నదన్నారు.వెనుకబడిన కులానికి చెందిన వాడినని, ప్రజలను మోసం చేయడం కోసం మూడోసారి అధికారంలోకి వచ్చినా గతంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట నీటి మూటలయ్యాయన్నారు. రైతు వ్యతిరేక మూడు నల్లచట్టాలను పూర్తిగా రద్దు చేయలేదన్నారు.దేశంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను, సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పుతున్నదన్నారు.బ్రిటీష్‌కాలంలోనే అనేక పోరాటాలు చేసి ప్రజలు సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం రద్దు చేయడానికి చూస్తున్నదనిన్నారు. ప్రజలు ఇచ్చిన ఫలితాన్ని బట్టి ప్రజా సమస్యల పరిష్కారం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని దేశంలో మోడీ అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలే శరణ్యమన్నారు.ఈ తరగతులలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, సిరిపంగిసామి, గంగాదేవి సైదులు, బూరుగుకృష్ణారెడ్డి, ఎండి పాషా, మద్దెలరాజయ్య పగిళ్ల లింగారెడ్డి,



శ్రీనివాసచారి, దయ్యాలనర్సింహ, గడ్డం వెంకటేశం, బొడ్డుపల్లి వెంకటేష్, జెల్లల పెంటయ్య, బోలగాని జయరాములు, బోల్లు యాదగిరి, ఎంఎ ఇక్బాల్, గుండు వెంకట నర్సు, రామేశ్వరి, రాములమ్మ నాయకులు సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి సంగునరేందర్, గద్దె నర్సింహ,బందెల ఎల్లయ్య, గంధమల్ల మాతయ్య, దండు పద్మారావు, వనం రాజు, చింతల శివ, ఈర్ల రాహుల్ పాల్గొన్నారు.

21న వేముల మహేందర్ వర్ధంతిని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు, అమరజీవి వేముల మహేందర్ 3వ వర్ధంతినిసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21న సుందరయ్య భవన్, భువనగిరిలో ఉదయం 11 గంటలకు



వ్యవసాయ కార్మికులు - కనీస వేతనాల చట్టం అమలు అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ తెలిపారు.ఆదివారం భువనగిరి పట్టణకేంద్రంలోని వైఎస్సార్‌గార్డెన్‌లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేముల మహేందర్ చిన్ననాటి నుండే ఎర్రజెండ చేతబట్టి అనేక కూలీ, భూమి పోరాటాలకు నాయకత్వం వహించి కూలీల,పేదల పక్షాన జీవితాంతం పనిచేసిన గొప్ప నాయకులన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు కావొస్తున్నా నేటికీ వ్యవసాయ కూలీలకు కనీసవేతనాలు అమలు కావడం లేదన్నారు.చాలీచాలని కూలితో కుటుంబాల పోషణకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కనీస వేతనాలు, చట్టం, ప్రభుత్వాల అమలుపై కార్యకర్తలకు అవగాహన కల్పించడానికి, తీసుకోబోవు పోరాటాల గురించి ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఈ సదస్సులో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెలపెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయకార్యదర్శులు సిరిపంగిస్వామి, కూకుట్ల చొక్కాకుమారి, గుంటోజి శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, సల్లూరి కుమార్, జిల్లా కమిటీ సభ్యులు చింతకాయల నర్సింహ, బొజ్జ బాలయ్య, కొండాపురం యాదగిరి, బోయయాదయ్య, షానకొండవెంకటేష్, దొడ్డిభిక్షపతి, పిట్టలశ్రీను, బొల్లెపల్లికిషన్, పద్మ పాల్గొన్నారు.

బాలికను హత్య చేసిన నిందితున్ని శిక్షించాలి

నవతెలంగాణ-రామన్నపేట

పెద్దపల్లి జిల్లా ఆసిఫాబాద్‌కు చెందిన (6) చిన్నారిని లైంగికదాడి చేసి హత్య చేసిన బీహార్‌కు చెందిన వ్యక్తిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని, ఇందుకోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ మహిళా మండలఅధ్యక్షురాలు గాదె శోభారాణి డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.మద్యం, డ్రగ్స్, గంజాయి సేవిస్తూ యువకులు రాత్రి వేళల్లో ఇష్టానుసారంగా తిరుగుతున్నారని వీరిపై పోలీసులు ప్రత్యేక నిఘాపెట్టాలని కోరారు. చిన్నారి బాలిక జీవితాన్ని చిదిమి వేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పక్కనే నిద్రపోతూ ఉన్న ఆ బాలికను కాపాడుకోలేకపోవడం చాలా బాధాకరన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై ఉక్కు పాదం మోపాలని సూచించారు.



మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన భిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో, రాజపేట మండలం పాము కుంట గ్రామానికి చెందిన రంగ లక్ష్మణ్ మరణించగా ఆదివారం ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ ఆలేరు ప్రభుత్వాస్పత్రి వద్ద లక్ష్మణ్ కుటుంబసభ్యులను పరామర్శించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మెన్ శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, పత్తి వెంకటేశు,సీసీ సత్తయ్య, రామచంద్రయ్య, పుట్ట పవన్, బైరి నర్సయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నుంచి ఆదినారాయణ సస్పెండ్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన వల్లందాసు ఆదినారాయణను కాంగ్రెస్ నుండి కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి సస్పెండ్ చేశారని ఆ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు.దానికి సంబంధించిన ప్రతులను మీడియాకు ఆదివారం విడుదల చేశారు. చందుపట్ల కాంగ్రెస్ కార్యకర్తలు,పీఏసీఎస్ చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి గతంలో చేసిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి వల్లందాస్ ఆదినారాయణ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించడంతో సస్పెండ్ చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి పట్టణంలోని హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి,సాయి బాబా గుడి చౌరస్తా సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటశ్రీను పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాజపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన రంగ లక్ష్మణ్ (46) గ్రామం నుండి ఆలేరు పట్టణం జాతీయ రహదారి మీదుగా, యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు వెళ్తుండగా , బైపాస్ పట్టణంలోకి ప్రవేశించే రోడ్డు పైన మార్గమధ్యలో ఆలేరు పట్టణంలో శనివారం సాయిబాబా గుడి సమీపంలో యూటర్న్ వద్ద మోటార్ సైకిల్ బైక్ నెంబర్ ఏపీ 29 ఎ ఎ 4597 పై వెళ్తుండగా, జనగామ నుండి హైదరాబాద్ వైపు అతి వేగంగా వెళుతున్న తవేరా కారు ఏపీ 29 డబ్ల్యూ 0455 నెంబర్ గల కారు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా, అతివేగంగా వచ్చి మోటార్ సైకిల్ ఢీ కొట్టింది. మోటార్‌సైకిల్ పై ఉన్న లక్ష్మణ్‌కు తీవ్రంగా గాయాలు కావడంతో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడి తండ్రి రంగ సాయిలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.మృతునికి కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

తీన్మార్ మల్లన్నకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్నను రాజపేట మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బొంతు సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాజపేట మండల అధ్యక్షులు బొంతు సుధాకర్, గంగు భావానంద్ రెడ్డి, గడమల యదేందర్, కొండపాక లాలుయాదవ్, కొండపాక మధుయాదవ్, మీస కరుణాకర్, బొంత ప్రవీణ్, నంగునూరు నరేష్‌గౌడ్, నంగునూరు మనీగౌడ్, చాడ బంగారి, తదితరులు పాల్గొన్నారు.



త్యాగానికి ప్రతీక బక్రీద్

- రంజాన్ తర్వాత ముస్లిములకు పెద్ద పండుగ

నవతెలంగాణ-భువనగిరి

నేడు బక్రీద్ పండుగ(ఈద్-ఉల్-ఆదా)ను ముస్లింలు నిర్వహించుకుంటారు.త్యాగనిరతికి, అల్లాపై విశ్వాసానికి ప్రతీకగా బక్రీద్ జరుపుకొంటారు. బక్రీద్‌ను పురస్కరించుకుని జిల్లాలోని ఈద్గాలను ముస్తాబు చేశారు. ముస్లిములు ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ఈద్ నమాజ్ చేయ్యడంతో పాటు మతపెద్దలు, మౌల్వీలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. నమాజు అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాక్షలు తెలుపుకోవడం జరుగుతుంది.అనంతరం ఖబ్రస్థాన్ లలోని తమ పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు చేస్తారు. పండుగ సందర్భంగా ఇండ్లలో విందులు నిర్వహిస్తారు. బక్రీద్ సందర్భంగా తాహత్తు కల్గిన వారు మేకపొట్టేళ్లను ఖుర్బానీ ఇస్తారు. ఖుర్బానీలను పురస్కరించుకుని జిల్లాలో పెద్దఎత్తున మేకపొట్టేళ్లను వ్యాపారులు అమ్మకానికి పెట్టారు. బక్రీద్ ఖుర్బానీ కోసం ముస్లిములు మేకపొట్టేళ్లను ఇప్పటికే సిద్ధం చేసుకున్నారు.

భువనగిరిలో 8.30కి నమాజ్

భువనగిరి పట్టణంలో ఈద్గాలో ఉదయం 8.30 ఉంటుందని ఈద్గా ముతవల్లి అజీజ్‌ఫారుక్స్ హుస్సెన్ ఆదివారం తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రత్యేక నమాజ్‌కు సమయపాలన పాటించాలని కోరారు. దింతో పాటు గంజ్ మజీద్, ఖిల్లా మజీద్‌లో ఉదయం 6 గంటలకు, హన్మాపుర్ రైల్వే గేట్ వద్ద మజీద్‌లో, చౌక్‌మజీద్‌లో ఉదయం 7 గంటలకు, రైల్వే స్టేషన్ మజీద్‌లో ఉదయం 7.15కు, నూతన ఈద్గా చెరువుకట్ట వద్ద 7.30 ఉంటుందని ఆయా ప్రత్యేక నమాజ్ కమిటీ ప్రతినిధులు తెలిపారు.ముస్లిములు సమయాన్ని బట్టి ప్రత్యేక నమాజ్ చేసుకోవాలని సూచించారు. హైద్రాబాద్ చౌరస్తా వద్ద ఉన్న ఈద్గాను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఏర్పాట్లులను మున్సిపల్ చైర్మెన్ ఈద్గా కమిటీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.





రేణుక ఎల్లమ్మ, మల్లికార్జున స్వామి పండుగలో ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ, మల్లికార్జున స్వామి పండుగ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం ప్రజలకు సుఖశాంతులతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, ఎంపీటీసీ పాశం శివానంద్ పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జూన్ 17. 2024 | www.navatelangana.com

పాలకేంద్రం చైర్మెన్‌గా పోడేటి మల్లయ్య

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం చైర్మెన్‌గా పోడేటి మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల్లో మల్లయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని రవీంద్రరావు నూతన మాజీ చైర్మెన్ లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మెన్ మల్లయ్య మాట్లాడుతూ సొసైటీ బలోపేతానికి, పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



విద్యుద్ఘాతంతో సబ్ స్టేషన్ ఆపరేటర్ మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

విద్యుద్ఘాతంతో సబ్ స్టేషన్ ఆపరేటర్ మృతి చెందిన ఘటన నేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్సై ఏ రవీంద్ర నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్లకు చెందిన మండవ. నాగేశ్వరరావు(40) అనే వ్యక్తి ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో మరో ముగ్గురితో కలిసి కల్లూరు గ్రామ శివారులో గల పాత విద్యుత్ లైన్‌కు ఉన్న వైర్లను టైట్ చేస్తున్న క్రమంలో అట్టి వైర్ల నుండి వెళుతున్న 11 కెవి వైర్లకు ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. ప్రస్తుతం మృతుడు మండవ. నాగేశ్వరరావు గరిడేపల్లి మండలం గడ్డిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ నందు ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మృతుని భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.



మధ్యాహ్న భోజన కార్మికులకిచ్చిన హామీ అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మలవీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు తమ మేనిఫెస్టోలో గౌరవ వేతనం రూ.10వేలు ఇస్తామనిఇచ్చిన హామీని ఈ విద్యా సంవత్సరం నుండే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక దొడ్డి కొమురయ్య భవనంలో నిర్వహించిన తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సంఘం (సీఐటీయూ) జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మధ్యాహ్న భోజన పథకంలో పని చేస్తున్నకార్మికులకు పెండింగ్‌బిల్లులను ప్రభుత్వం వెంటనే తమ ఖాతాలలో బిల్లులు వేతనాలు చెల్లించాలని, గ్రామాలలో అనేక విధాలుగా రాజకీయ ఒత్తిళ్లు చేస్తున్నారని, అమ్మ ఆదర్శ పాఠశాలకమిటీల పేరుతో పథకం ప్రారంభమైనప్పటి నుంచి పనిచేసే కార్మికులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అమ్మ ఆదర్శపాఠశాల కమిటీలు కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.ఇలాంటి ఇబ్బందులను ఆపివేయాలని, అమ్మ కమిటీలు పాఠశాల అభివృద్ధి పనుల పర్యవేక్షణలో జరగాలని కార్మికులను ఇబ్బందులకు గురి చేయొద్దని హితువు పలికారు. కార్మికులకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు, ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, వంటషెడ్లు లేని చోట నిర్మించాలని, అల్పాహారానికి ఎలాంటి వేతనం నిర్ణయించి నందువలన కార్మికులు అల్పాహారం వేతనం నిర్ణయించేంత వరకు అల్పాహారం వండొద్దని కార్మికులకు సూచించారు. నూతన ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలుపుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లులు వేతనాలు ఇతర సమస్యలకు కోసం జూన్ 24వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు కార్మికులు పెద్దఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులకు వంట చేసే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఎలాంటి భద్రతా లేదని తక్షణమే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.నూతనంగా ప్రవేశపెట్టిన అల్పహారానికి పాత్రలు ప్రభుత్వమే ఇచ్చి కార్మికులతోనే వండివ్వాలని స్వచ్ఛందసంస్థలకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని కోరారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూచార్జి ఒక్కో విద్యార్థికి 25 రూపాయలు చొప్పున ఇవ్వాలని, వంటకు సరిపడా గ్యాస్‌ను పూర్తిగా సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



పానుగంటి లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ జిల్లా సహాయకార్యదర్శి అల్లి అనురాధ, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మేడి హంస యూనియన్ జిల్లా నాయకులు అనుముల అలివేలు, దమయంతి, సంగీత, చిత్రం ఇంద్రమ్మ, వట్టికోటి అంజమ్మ, ఊట్కూరి వెంకటమ్మ, రొయ్య నిర్మల, చిత్రం జగదాంబ, పుష్పలత, ఇందిరా, ఆర్.అలివేలు, మల్లమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



నవతెలంగాణ-చివ్వెంల

హైదరాబాద్ నుండి కుమారుడిని చూడడానికి వచ్చి రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి చెందగా తండ్రికి తీవ్ర గాయలైన ఘటన ఉండ్రుగొండ శివారులో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. చివ్వెంల ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ జిల్లా కరప మండలం ఆరుట్లకట్ట గ్రామానికి చెందిన రాయుడు వెంకట రమణ, అనంత లక్ష్మి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఉండ్రుగొండ శివారులోని లోగిలి హోటల్‌లో పనిచేస్తున్న తమ పెద్ద కొడుకు రాయుడు హరీష్‌ను చూడటానికి హైదరాబాద్ నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. అదే క్రమంలో హోటల్ సమీపంలోని యూ టర్న్ తీసుకునే సమయంలో హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వెళ్తున్న కారు అతి వేగంగా వచ్చి వెనకనుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఇద్దరూ బండితో సహ రోడ్డుమీద పడగా అనంత లక్ష్మి తలకు ఇతర చోట్ల తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె భర్త వెంకట రమణకు బలమైన గాయాలు కావడంతో 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కొడుకు హరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి వెల్లడించారు.

కళాకారులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగారం

కళాకారులకు అండగా ఉంటానని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో కళాకారుడు డప్పు సుధాకర్ సంతాప సభలో పాల్గొని మాట్లాడుతూ సమాజంలో కళాకారుల సేవలు మరువలేనివి అని కొనియాడారు. కళాకారుల కుటుంబాలకు ఆపదలో ఉంటే లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందంచేస్తానన్నారు. సందర్భంగా కళాకారుల జీవితాలని గుర్తుచేసుకొని బావోద్వేగానికి గురైనారు. అనంతరం దచ్చున్న దారిలో అంటూ పాట పాడి కళాకారులపై తన అభిమానాన్ని చాటుకున్నారు. మృతుని కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తదనంతరం సుధాకర్ పాటల సీడీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య, వెంకట బిక్షం, దశరథ, కళాకారులు రాష్ట్ర గాయకురాలు వేముల పుష్ప, తెలంగాణ ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న, గిద్దె రామ నరసయ్య, నేర్నాల కిషోర్, మద్దెల సందీప్, మందుల విజయ, కూరం లింగయ్య, గడ్డం ఉదయ్, వేణు, నాగరాజు, మల్లిక, అనుదీప్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులందరికీ నూతన పెన్షన్లు ఇవ్వాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

వికలాంగులందరికీ నూతన పెన్షన్లు ఇవ్వాలని వికలాంగుల పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల రాము అన్నారు. ఆదివారం పట్టణకమిటీ సమావేశం ఆకుల రాము అధ్యక్షతన హుజూర్నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా బోగస్ వికలాంగుల పెన్షన్లను త్వరితగతిన తీసివేయాలన్నారు అదేవిధంగా అర్హులైన నూతన వికలాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలన్నారు పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద వికలాంగుల అందరికీ ఇండ్లను మంజూరు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు పొనుగుపాటి లక్ష్మణరావు పట్టణ అధ్యక్షుడు మన్యం వీరాంజనేయులు ఆసోదు శ్రీనివాసరావు ఇందిరాల పిచ్చయ్య మహిళా అధ్యక్షురాలు రూపా రాణి ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నాగరాజు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే సామేలు

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తుంగతుర్తి ఎమ్మెల్యే ముఖ్య వ్యక్తిగత అనుచరుడు పాల్వాయి నాగరాజు జన్మదిన వేడుకలు ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిని పంపిణీ చేశారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి మండల నాయకులు సాబా ది వాసుదేవరెడ్డి ,భద్రాచలం నాగేశ్వరరావు, నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని గుట్టపై ప్రతిష్ఠించబడ్డ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేలు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల వల్ల వర్షాలు పడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుఖంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు, నాయకులు సుంకరి జనార్దన్, మూల అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, పాలెపు చంద్రశేఖర్, పేరాల వీరేష్, చిరబోయిన హనుమంతు, పద్మనాభరెడ్డి, పత్తేపురం సుధాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.



చేనేత సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహించాలి

- యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు వనం శాంతికుమార్

నవతెలంగాణ-మోత్కూర్

చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర టెస్కొని పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు వనం శాంతి కుమార్ అన్నారు.ఆదివారం మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలోని యూటీఎఫ్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.చేనేత వస్త్రనిల్వలను తక్షణమే కొనుగోలు చేయాలని, చేనేత కార్మికులకు పని కల్పించాలని కోరారు.చేనేత వస్త్ర పరిశ్రమ ముడి సరుకులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని రద్దు చేయాలని, చేనేత కార్మికులకు అవసరమైన రుణాలు బ్యాంకుల ద్వారా అతి తక్కువ వడ్డీకి ఇవ్వాలని, కనీసం ప్రతి చేనేత కార్మికుల కుటుంబానికి రెండు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.చేనేత రంగ అభివృద్ధికి ప్రతి సంవత్సరం రెండువేల కోట్ల నిధులు కేటాయింపు చెయ్యాలని, చేనేత కార్మికుల ఆరోగ్య రక్షణకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, కార్మికులకు వర్క్ షెడ్యూలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,ప్రభుత్వ సిబ్బంది యూనిఫాములకు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు చేనేత వస్త్రాలను అందజేయాలని అన్నారు. చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ మాఫీ చేయాలని అన్నారు. మగ్గం వేసే చేనేత కార్మికులకు చేనేతబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి యాదయ్య,పసునూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సహకార కేంద్ర బ్యాంకుపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కుర్రారం గ్రామంలో ఆదివారం నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించారు. డిపాజిట్ సేవింగ్ అకౌంట్, కరెంట్ అకౌంట్, లాకర్, గోల్డ్‌లోన్, ఇతర లోన్‌ల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. 50 మంది రైతులు ఖాతాదారులుగా చేరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఎండి షరీఫ్, రేణిగుంట పీఏసీఎస్ చైర్మెన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, సెక్రెటరీ సిల్వేరు శేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ టి.లక్ష్మణ్‌రావు, క్లర్క్ వల్లూరి శివరాములు, సబ్‌స్టాప్ ఆర్.వెంకటేష్, ఏ. రాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాయగిరి సర్వీస్ రోడ్డులో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా, నాగారం మండలం, వర్ధమాన్ కోట గ్రామానికి చెందిన మామిడి సాయి కుమార్ ఘట్‌కేసర్‌లోని కేపీఆర్ఐటీ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు పల్సర్ బైక్పై రాగిరి సర్వీస్ రోడ్డులో రాయగిరి వైపు వెళ్తుండగా జియో పెట్రోల్ బంప్ దాటగానే ఆర్టీసీ బస్సు ఢీకొని చనిపోయాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు కావాల్సి ఉంది.



రాజకీయశిక్షణా తరగతుల కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దళిత కులపోరాట సమితి, రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు, యాదగిరిగుట్టలో 18 ,19వ తేదీలలో నిర్వహించనుండగా , తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో ఆదివారం సీపీఐ కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, దళిత కులపోరాట సమితి మండల సమితి నాయకులు బొడ్డు ఆంజనేయులు, ముక్కా విజయ, సరళ , రాజు తదితరులు పాల్గొన్నారు.



25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బొలెరో ట్రాలీ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం..ఆదివారం బద్యానాయక్‌తండాకు చెందిన నేనావత్ చిరంజీవి తన బొలెరో ట్రాలీ వాహనంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద వాహనాన్ని పట్టుకొని బియ్యాన్ని సీజ్ కేసు నమోదు చేసి వ్యక్తిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ముస్లిం సోదరులందరికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన బక్రీద్ పండుగ, త్యాగం, సహనం ఇచ్చే సందేశాలకు ప్రతీక అని..దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ఆత్మీయ ముస్లింసోదరులందరు ఈ పండుగ జరుపుకుంటారన్నారు.. కరుణకు, భక్తికి, విశ్వాసానికి, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అల్లా అనుగ్రహం, మహ్మద్ ప్రవక్త ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అభిలాషించారు.

సూడో నక్సలైట్ల ముఠా అరెస్టు

- వివరాలు వెల్లడించిన ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

నలుగురు సూడో నక్సలైట్ ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ చందనా దీప్తి. తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు.గత నెల 28న గణపురం గ్రామశివారులోగల పెద్దమ్మతల్లి గుడి శుభ్రం చేయాయడానికి వెళ్లిన తోటకురి పెద్ద వెంకటయ్య కు గుడిలో ఒక వైపు మూలకు 3 తుపాకులు కనిపించాయి.అతను సమాచారం మేరకు పోలీసులు 3 తుపాకులను పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా, విచారణ చేస్తున్న క్రమంలో కొందరు సాక్ష్యాలను ఆధారంగా గణపురం గ్రామానికి చెందిన తోటకూరి శేఖర్ తుపాకులను దాచాడనే అనుమానంతో అంగడిపేటలో పట్టిబడిచేసి విచారించారు. శేఖర్ గతంలో అక్రమంగా తుపాకులు కలిగి ఉండి హాలియా పోలీసు స్టేషన్ కేసులో జైలుకు జైలుకు వెళ్లాడు. జైలులో రమేష్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి వాళ్ళు బయటికి వచ్చిన తర్వాత ఎలాగైనా తొందరగా జీవితంలో స్థిరపడాలని ఉద్దేశంతో రమేశ్‌కి తెలిసిన మహబూబాబాద్ జిల్లాకు చెందిన లక్ష్మీనారాయణ, శ్రీనివాసలు కలిసి సూడో నక్సలైట్లుగా మారి తుపాకులను ధరించి ధనవంతులను, మైనింగ్ వ్యాపారులను, రియల్ ఎస్టేట్ వ్యాపారులను అదేవిదంగా రోడ్డుపై వెళ్ళే వాహనాలు ఆపి తుపాకులు చూపించి బాయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేసి ఆర్థికంగా తొందరగా స్థిరపడాలని ఉద్దేశంతో పథకం అమలుపరచుటకు తుపాకులను, జీకే వీధి సావర్ల,విశాఖపట్నం దగ్గరలో కొనుగోలు చేశారు. తుపాకులను కొన్ని రోజులు శేకర్ తన ఇంట్లో ఉంచుకొని బయపడి గణపురం గ్రామం చివర జనసంచారం లేని పెద్దమ్మ తల్లి గుడిలోభద్రపరిచాడు. ఇట్టి తుపాకులు పెద్దవిగా ఉన్నాయని బావించి వాటితో పాటు పిస్టల్ లాంటి చిన్న తుపాకులను ఉంటే సులువుగా కనపడకుండా పట్టుకెళ్ళ వచ్చునని, అట్టి పిస్టల్ కొనుగోలు కోసం అన్వేషిస్తున్న క్రమంలో ఆదివారం అంగడిపేటలో శేకర్ పోలీసులకు పట్టుబడ్డాడు. ఇట్టి కేసులో దర్యాప్తు కొనసాగుతోందని ఈ దర్యాప్తులో ఇంకేమైనా కొత్త విషయాలు తెలిస్తే వాటి ఆధారంగా కేసు పురోగతి ఉంటుందన్నారు. ఏవరైనా ఇలాంటి అక్రమ ఆయుధాలు కలిగి ఉండడం నేరం.బెదిరిపులకు పాల్పడినా, ఇతరులను బెదిరించే విదంగా ఆయుధాలు కలిగి ఉన్న వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఇట్టి కేసులను ఛేదించుటకు దేవరకొండ డి డీఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక బృందం అయిన కొండమల్లేపల్లి సీఐ కె.ధనంజయ్, గుడిపల్లి ఎస్సై డి.నర్సింహులు, సిబ్బంది, హేమూనాయక్, సత్యనారాయణ, హట్టినాయక్, కొండల్, భాస్కర్, మహేశ్, గురువారెడ్డి, లాలూనాయక్ లను ఎస్పీ అభినందించారు.



జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాలలో పోస్టుల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న(32) పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో యాదాద్రి భువనగిరి జిల్లా పొరుగు సేవల పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీం సభ్యులు సెక్రెటరీ బి.శాంతిశ్రీ ఆదివారం ఓక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు యాదాద్రి. తెలంగాణ గౌట్. ఇన్ : వెబ్సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ఈ నెల 18 నుండి 22వ తేది సాయంత్రం 5 గంటలలోగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం నందు గల తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ (టీం) ఆఫీసులో అందజేయాలని తెలిపారు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని, ఇంతకుపూర్వం ప్రజావాణి లేదా టీం కార్యాలయంలో అప్లై చేసుకున్న వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు జిల్లా ఉపాధికల్పనా కార్యాలయం నందు గల టీం ఆఫీస్ నందు లేదా వెబ్సైట్ నందు సంప్రదించాలన్నారు.10 డేటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టుల కోసం ఏదైనా డిగ్రీ గ్రాడ్యుయేషన్, గుర్తింపు పొందిన ఇనిస్టిట్యూట్ నుండి పిజిడిసిఏ సర్టిఫికేట్ ఉండాలని తెలిపారు.4 డిసెక్షన్ హాల్ అటెండెంట్స్ పోస్టుల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత మరియు అనాటమీ (డిసెక్షన్ హాల్) లేదా ఫోరెన్సిక్ మెడిసిన్ డిపార్ట్మెంట్ నందు ఏడాది అనుభవం ఉండాలని తెలిపారు.4 ల్యాబ్ అటెండెంట్స్ పోస్టుల కోసం బిఎస్సీ ఎంఎమ్ ఏలీ టి ఉత్తీర్ణత , పారా మెడికల్ బోర్డు యందు రిజిస్ట్రేషన్ అయ్యి ఉండాలని తెలిపారు. 8 సబర్డినేట్ స్టాఫ్ పోస్టుల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు.2 రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల కోసం డిప్లమా ఇన్ మెడికల్ రికార్డ్ మరియు మెడికల్ రికార్డ్ మెయింటెనెన్స్ లో అనుభవం కలిగి ఉండాలని తెలిపారు.4 థియేటర్ అసిస్టెంట్ పోస్టుల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత మరియు గుర్తింపుపొందిన ఇనిస్టిట్యూట్ నుండి ట్రెనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని తెలిపారు.ఇట్టి పోస్టులను మెరిట్, అర్హతల ఆధారముగా భర్తీ చేయబడునని, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 18 నుండి 44 సంవత్సరాల వయస్సు, అర్హతలు కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తుతో పాటు విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవపత్రం, ఆధార్ కార్డు, నాల్గో తరగతి నుంచి పదవ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్స్ కాపీలు జతపరిచి జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయములోని తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెన్స్ మిషన్ (టీమ్) కార్యాలయములో ఈ నెల 18 నుండి 22వ తేది సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించాలని, నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని, పూర్తి వివరాలకు టీం ఆఫీస్, జిల్లా ఉపాధికల్పనా కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో డాన్ టు డస్క్

నవతెలంగాణ-నకిరేకల్

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాను అనుసారం డాన్ టు డస్క్ ప్రోగ్రాం (సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు) వాసవి క్లబ్, వాసవి క్లబ్ కపుల్స్, వాసవి వనిత క్లబ్ నకిరేకల్ అధ్వర్యంలో ఆదివారం స్థానిక సత్యసాయిబాబా మందిరంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవియాన్ గోల్డెన్ స్టార్ గంగిశెట్టి గంగాధర జగదీష్‌కుమార్ హాజరై సేవా కార్యక్రమాలను ప్రారంభించారు.సేవా కార్యక్రమాలలో భాగంగా వీధి వ్యాపారులకు గొడుగులు, విద్యార్థులకు స్టేషనరీ కిట్లు, ట్రాఫిక్ పోలీసులకు మాస్కులు, సన్మానం, కంటి, ఆర్గాన్లకు హామీ, వాటర్ ట్యాంకులు, వాసవి మాత ఆలయానికి ట్యూబ్ లైట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌరవ అతిది ఉప్పల వెంకటరమణ, రీజియన్ చైర్మెన్ దేవరశెట్టి సత్యనారాయణ, డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివకోటి ఆంజనేయులు గుప్త, కపుల్స్ క్లబ్ చార్టెడ్ అధ్యక్షులు గుండా గోపి కల్యాణి, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్ కరుణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉప్పల శివకృష్ణ, వనిత క్లబ్ అధ్యక్షురాలు వాడకట్టు రాధిక, కపుల్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వీరవల్లి రఘునాథ్ రాగ కవిత, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి రవి, వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి కందగట్ల భవాని, వాసవి క్లబ్ కోశాధికారి వజ్రపు సంతోష్ కుమార్, వనిత క్లబ్ కోశాధికార శరివిరాల శ్రీలత చందా కృష్ణయ్య విజయలక్ష్మి మీలా సత్యనారాయణ రమాదేవి దాచేపల్లి శ్రీనివాస్ గుండా శేఖర్ శ్రీకాకోళ్ల వెంకన్న హైమావతి, వాడకట్టు సంతోష్, కందగట్ల పవన్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జూన్ 17 . 2024 | www.navatelangana.com

బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

● వైస్‌ఎంపీపీ అర్వపల్లి సరితా నర్సింహ

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



అహర్నిశలు దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంత్రి పదవికి అన్ని విధాల అర్హుడని, తెలంగాణ కాంగ్రెస్ అధిష్టానం మంత్రి పదవి ఇచ్చి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఉమ్మడి పీఏ పల్లి మండల వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితా నరసింహ్మా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఉమ్మడి నల్గొండ జిల్లా జడ్పీ చైర్మన్‌గా పనిచేసిన అనుభవమున్న గిరిజన నేతకు మంత్రి పదవి కోసం జిల్లా మంత్రులు సహకరించి,సముచిత స్థానం కల్పించాలని కోరారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మద్దిరాల



ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పెద్దూరి అశోక్‌కు 16 ఏండ్ల క్రితం మండల పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన లక్ష్మీప్రసన్నతో వివాహం జరిగింది. వారికి కుమారుడు కూతురు ఉన్నారు. నాలుగు సంవత్సరాలు నుండి భార్య కాపురానికి రాక పోవడంతో మద్యానికి బానిసై మనస్థాపం చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పాలకుల విధానాలతో కుదేలవుతున్న చేనేత పరిశ్రమ

● చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్

నవతెలంగాణ-భువనగిరి

కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం చేనేత కార్మికులను పరిశ్రమను ఆదుకోకపోగా గతంలో ఉన్న పథకాలను నిర్వీర్యం చేస్తున్నారని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ విమర్శించారు. ఆదివారం ఆయన రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి యాదయ్య పసునూరి లక్ష్మిలతో కలిసి నవతెలంగాణతో మాట్లాడారు. మనదేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది చేనేత పరిశ్రమపై ఆధారపడి ఉన్నారని తెలిపారు.1950 లో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, నాటి హోరీమ్ మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ గారలు నూలు మరియు అద్దకంలో వాడే రసాయనాలపై ఎలాంటి పన్నులు వేయవద్దని, చేనేత టెక్స్‌టైల్ రంగానికి సబ్సిడీలు ఇవ్వాలని సూచించారని తెలిపారు. ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కల్చరల్ ఆక్టివిస్టు అయిన పుపుల్ జయకర్ సలహా మేరకు చేనేత టెక్స్ టైల్ రంగ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హాండి క్రాఫ్ట్ బోర్డును 2020 ఆగష్టులో రద్దు చేసిందన్నారు. 1992 లో హాండ్ లూం అండ్ టెక్స్ టైల్ రంగం అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా బోర్డును, ఆల్ ఇండియా పవర్ లూమ్ బోర్డును 2020 లో రద్దు చేసిందన్నారు. చేనేత కార్మికుల కోసం ప్రవేశ పెట్టిన మహాత్మా గాంధీ బున్కర్ యోజన పథకాన్ని 2014 లోనే రద్దు చేసిందన్నారు. త్రిఫ్ట్ ఫండ్ కం సేవింగ్స్, సెక్యూరిటీ పథకం రద్దు చేయడం వలన కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే 40 శాతం రావడం లేదన్నారు. చేనేత కార్మికుల కోసం ప్రవేశ పెట్టిన ఐసీఐసీఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమును,హౌస్ కామ్ వర్క్ షెడ్ పథకాలన్నింటిని రద్దు చేసిందన్నారు. చేనేత రంగ అవసరాలకు సరఫరా చేయాల్సిన చీలప నూలు తయారీ కోసం నిర్దేశించిన యాంక్ యార్న్ ఆబ్లిగేషన్ ఆర్డర్ 'ఏ' ను నిర్వీర్యం చేసిందన్నారు. చిలప నూలు ఉత్పత్తి శాతాన్ని 40 శాతం నుండి 15 శాతానికి తగ్గించడం వలన చిలప నూలు మార్కెట్ లో కొరతతో నూలు రేట్లు రెట్టింపు అయినయన్నారు. చేనేత కార్మికులు కొనుగోలు చేసే నూలుపై, వస్త్రాలపై జి యస్ టిని 5 శాతం నుంచి 12శాతం వరకు పెంచినదన్నారు. చేనేత పరిశ్రమలో ఉపయోగించే రంగులు రసాయనాలపై 18శాతం జి యస్ టి విధించటంతో చేనేత పరిశ్రమ ఉత్పత్తులపై విపరీతమైన భారం పెరిగిందన్నారు. చేనేత రంగంపై కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు వలన నూలు మూడు సరుకుల ధరలు విపరీతంగా పెరిగి చేనేత వస్త్రాల ధరలు పెరిగి డిమాండ్ తగ్గి పోయిందన్నారు. చేనేత వస్త్రాలపై విధించిన పన్నుల వలన నూలు వస్త్రాల ధరలు విపరీతంగా పెరిగి చేనేత వస్త్రాల అమ్మకం పడిపోయి చేనేత కార్మికులు తమ కుటుంబాలను పోషించలేక తెలంగాణా ప్రభుత్వ లెక్కల ప్రకారంగా 2010 నుండి 2020 వరకు రాష్ట్రంలో 323 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్రంలో కరోనా కాలం నుండి సంక్షోభంలో మునిగిన చేనేత వస్త్ర పరిశ్రమ ఇంకా కుదుట పడలేదు. రాష్ట్రంలో చేనేత కార్మికులు వస్త్ర వ్యాపారులు (మాస్టర్ వివర్స్) మరియు చేనేత సహకార సంఘాల దగ్గర దాదాపు 300 కోట్ల చేనేత వస్త్ర నిల్వలు ఉన్నాయి నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను అమ్ముకోవడానికి మార్కెట్ లేకపోవడం వలన చేనేత వస్త్రాల ఉత్పత్తులు నిలిచి పోవడంతో రెక్కాడితే గాని డొక్కాడని చేనేత కార్మికులు పనిలేక వీధిన పడి ఆకలికి అలమటిస్తున్నారన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ద్వారా రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసినట్లు చేనేత వస్త్రాలను ప్రభుత్వమే నిరంతరాయంగా కొనుగోలు చేయాలన్నారు.



రామాలయం నిర్మించిన

అయోధ్యలోనే ఓడిన బీజేపీ

● సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి

రామమందిరాన్ని నిర్మించిన అయోధ్యలోనే మతతత్వ బీజేపీ ఓటమిపాలైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్బీనగర్‌లో గరిడేపల్లి నేరేడుచర్ల పాలకవీడు మండలాల పార్టీ సభ్యుల శిక్షణా తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో మతతత్వాన్ని రెచ్చగొట్టి 400 సీట్లు సాధిస్తామని గొప్పలు పలికిన మోడీ సొంతంగా అధికారం చేపట్టలేక టీడీపీ ఆర్జేడీలను కలుపుకొని అధికారంలోకి వచ్చారని, ఉత్తరాది రాష్ట్రాల్లోనూ మోడీ అనుకున్న విధంగా సీట్లు రాలేదన్నారు. రాష్ట్రంలో గతంలో ఉన్న బీఆర్ఎస్ నేడు అడ్రస్ లేకుండా పోయిందన్నారు. కమ్యూనిస్టులకు అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిరంతర పోరాడుతామన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడు ఎందుకు ప్రతి కార్యకర్త సైద్ధాంతికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నారు. రాజకీయ శిక్షణాతరగతులు పార్టీ సభ్యుడు తన కర్తవ్యాలను అమలు చేసేందుకు నికరంగా పోరాడేందుకు కార్యోన్ముకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, పార్టీ కమిటీ సభ్యులు మండల కార్యదర్శిలు అనంతు ప్రకాష్, ఎస్కే యాకూబ్, నగేష్ పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, సిరికొండ శీను, వివిధ మండల నాయకులు వరలక్ష్మి, సుశీల, మచ్చ సోమయ్య, సుంకరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, పగడాల మటేష్, దోసపాటి బిక్షం, మాజీ సర్పంచ్ ధనమూర్తి, బోయిల్ల అర్జున్, రామ్మూర్తి, సైదులు, అంబటి బిక్షం, శీను, నాగయ్య, మట్టయ్య, బిక్షం పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

● రూ.1,45,300 నగదు స్వాధీనం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి గ్రామ శివారులోని ఒక ఇంట్లో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నర్ర అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. పట్టణ శివారులోని ఒక ప్రైవేట్ ఇంట్లో పేకాట ఆడుతున్నారని నార్కట్ పల్లి ఎస్సై కి విశ్వసనీయ సమాచారం రావడంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి అట్టి ఇంటిపై దాడి చేయగా పేకాట ఆడుతూ 8 మంది వ్యక్తులు పట్టుబడినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుండి నాలుగు బైకులు, ఒక కారు, 9 సెల్ ఫోన్స్, రూ: 1,45,300లు నగదును స్వాధీనం చేసుకొని, ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని హైద్రాబాద్‌లో ఆయన నివాసంలో ఆదివారం బౌరవాణి కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగోటి శేఖర్, ముక్కముల నాగరాజు ,సింగం నరసింహ యాదవ్ , ముప్పిడి రవి పాల్గొన్నారు.

టీపీసీసీ మాజీ అధ్యక్షున్ని కలిసిన కలిసిన ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టీపీసీసీ మాజీ అధ్యక్షుడు హనుమంతరావు జన్మదినం పురస్కరించుకొని ఆదివారం ఆయన నివాసం వద్ద జన్మదిన వేడుకలు జరగగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శాలువాతో ఘనంగా సన్మానించారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.హనుమంతరావు సంపూర్ణఆయురారోగ్యంతో జీవించాలని శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి వేడుకున్నట్టు తెలిపారు.

పోలీసుల వెహికల్ మార్చ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం సాయంత్రం పోలీసులు పట్టణంలో వెహికల్ మార్చ్ నిర్వహించారు. ఈ నెల 17న బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం నుండి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల వాహనాలు సైరన్ మోగిస్తూ మార్చ్ ప్రారంభించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ముందుంటామని ప్రజలకు భరోసా కల్పించేందుకు మార్చ్ నిర్వహించామని పోలీసులు పేర్కొన్నారు. వెహికిల్ మార్చ్‌లో డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, వన్, టూ టౌన్, రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్లు జి.సుధాకర్, పి.నాగార్జున, కె. వీరబాబు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పాముకాటుకు గురై మహిళ మృతి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన కటికల తార పాముకాటుకు గురై మృతి చెందింది.ఆదివారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాముకాటు వేయడంతో చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్న తార మృతి చెందినట్లు చెప్పారు.

సహజ వనరులను సంరక్షించుకుందామని సామూహిక ప్రతిజ్ఞ

నవతెలంగాణ-చౌటుప్పల్



గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ట చౌటుప్పల్ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్యారాజు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణకేంద్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు విధిగా చేనేతబట్టలు ధరించాలని, ప్రతి నిత్యం మొక్కలు నాటి సంరక్షించాలని, వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా ఒడిసిపట్టాలని, గ్యాస్, వాహనాలు, ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలని, స్వదేశీ స్వావలంబన స్వాభిమానంతో జీవించాలని, సత్యం, అహింసా మార్గంలో నడుచుకుంటూ ప్రతి ఒక్కరూ సహజ వనరులను సంరక్షించుకుందామని సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాంధీ జ్ఞాన ప్రతిష్ట స్టేట్ వైస్‌చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెన్‌రెడ్డి సంధ్యారాజు పుట్టిన రోజున సర్వమతగురువుల ఆశీర్వచనాలతో చేనేత శాలువాలను కప్పి గాంధీజీ జ్ఞాపకం అందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, ట్రస్మా రాష్ట్రఉపాధ్యక్షులు కేవీబీ.కృష్ణారావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధానకార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షులు బొబ్బిళ్ల సంధ్య, ప్రతినిధులు యానాల రాధిక, శోభారాణి, నీరజ, తొర్పునూరి భవానీ, రాధిక, జయశ్రీ, శ్రావణి, ఝాన్సీ, రాణి, శారద, రేవతి, సువర్ణలక్ష్మీ మంజు, మమత, పుష్ప, కీర్తన, జయ, రూప పాల్గొన్నారు.

ఆయకట్టు రైతులకు నీటి విడుదల



నవతెలంగాణ-శాలిగౌరారం

తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారంలోని చెరువు నుండి ఆయకట్టుకు నీటిని విడుదల చేసిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ముందుగా గంగమ్మ తల్లికి వేద పండితులతో పూజలు నిర్వహించారు. గంగా దేవి కి హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందులసామేలు నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతు నీటి ద్వారా శాలిగౌరారం మండలపరిధిలోని 9 తొమ్మిది గ్రామాలలో సుమారుగా 5 వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు.ఇరిగేషన్ అధికారులు గతంలో పూర్తికాకుండా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి వృథా కాకుండా రైతులకు సాగు చేసుకునే విధంగా అందించాలన్నారు.గతంలో కాంట్రాక్టర్లు చేసిన తప్పిదాలను సరిచేయాలన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో ఏడు నియోజకవర్గాలలో అత్యధికంగా 73 వేల మెజారిటీతో తుంగతుర్తి ప్రజలు నన్ను ఆశీర్వదించారన్నారు.తుంగతుర్తి ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.ఎమ్మెల్యే సామేలుతో సమన్వయంతో పనిచేసి నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.శాలిగౌరారం ప్రాజెక్టులో బోటింగ్ సిస్టం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, జెడ్పీటీసీ ఎర్రరణిల యాదగిరి, ఎంపీటీసీ జోగు సైదమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమరంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అన్నెబోయని సుధాకర్, గూని వెంకటయ్య, దండ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఫాదర్స్ డే సందర్భంగా అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 50 మందికి బిర్యానీ ప్యాకెట్లు అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ భూతం అరుణకుమారి మాట్లాడారు. మద్యం వలన వయస్సుతో సంబంధం లేకుండా వాహనాలు నడపడం వల్ల రోడ్డు యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, మద్యం తాగి డ్రైవ్ చేయడం వలన రోడ్డు నుండి వచ్చే అమాయకులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు 30 సంవత్సరాలకే విధవరాలు అవుతున్నారని, పిల్లల భవిష్యత్ చిన్నాభిన్నమవుతుందని అన్నారు. ఇంటి యజమాని చనిపోవడం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.ప్రభుత్వం దయవుంచి మద్యాన్ని నిషేధించాలని కోరుతూ ప్రతి ఒక్కరూ సేవాభావంతో ఉండాలని కోరారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, సపోర్టుగా ఉండే నా స్నేహితులకు అశోక్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సేవాభావం కలిగిన స్నేహితులిద్దరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగంటి సంధ్యారాణి, బోరుగొర్ల నాగమణి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కనకదుర్గాదేవి మల్లేశ్వరస్వామి వైభవంగా కల్యాణం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో ఆదివారం రాత్రి శ్రీ కనకదుర్గాదేవి మల్లికార్జున స్వామి కల్యాణమహోత్సవం వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య అంగరంగ వైభవంగా ,కమనీయం రమనీయం, దుర్గా మల్లేశ్వర స్వామి కల్యాణమహోత్సవానికి దేవతలే దిగివచ్చారా అన్న విధంగా భక్తుల సమక్షంలో కమనీయంగా,రమణీయంగా ఆలయ ప్రధానార్చకులు ఆలేటి రంగారావుశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. దుర్గా మల్లేశ్వర స్వాములను పట్టు వస్త్రాలతో అలంకరించారు, అందంగా ముస్తాబు చేశారు.అనంతరం మహిళా భక్తులు స్వామి అమ్మవార్లకు వడిబియ్యం పోశారు. సారెను బహూకరించారు. అనంతరం అన్న ప్రసాదన వితరణ నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్చకులు కిషోర్‌శర్మ, భీష్మాచార్యులు, కటుకూరి నరేందర్‌రెడ్డి, బేతి రాములు, బొమ్మ సందీప్, గార్లపాటి శ్రీనివాస్, పాశికంటి శ్రీనివాస్, పి.కృష్ణ, నీలం పద్మా వెంకటస్వామి, మురారిశెట్టి రాజేశ్వర్,బజ్జూరిరవీందర్, మురారిశెట్టి వెంకటేష్, అయిత వెంకటేష్ , యాట శివ, నాలం సుబ్రమణ్యం, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 6 గంటలకు హైదరాబాద్ నుండి మంత్రి బయలుదేరి ఉదయం 8 గంటలకు నల్లగొండ చేరుకొని మునుగోడు రోడ్ లోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బక్రీద్ వేడుకల్లో పాల్గొంటారు. 9 గంటలకు జిల్లాలో ఏర్పాటు చేసిన ఇతర కార్యక్రమాలలో పాల్గొని 11:30 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తారు.

నాణ్యమైన విద్యను అందించండి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ ఎస్పీ కన్వెన్షన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలని మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాని చెప్పారు. ఎమ్మెల్యే కూడా ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్ నియోజవర్గ స్థాయి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీమన్నారాయణ కోరారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని నవ జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు సుమారు 250 మంది మూర్ఛ, పక్షవాతం రోగులకు పరీక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ శ్రీనివాస రాజు, నామిరెడ్డి శేఖర్ రెడ్డి, ఈ లక్ష్మీనారాయణ సహకారంతో ఉచిత మందులు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మూర్ఛ పక్షవాతం రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు పూల శ్రీనివాస్, రమణారెడ్డి, నక్క శ్రీనివాస్, కృష్ణారావు, కోటిరెడ్డి, ఎం మట్టారెడ్డి, కేశవులు, సత్యనారాయణ, నసీమా, పి. సత్యనారాయణ, రావు తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-చింతలపాలెం

పేకాడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్టు ఎస్సై సైదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నక్కగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నరనే సమాచారంతో సిబ్బందితో కలిసి ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా నలుగురుని పట్టుకున్నారని, ఇద్దరు వ్యక్తులు పారిపోయారని, వారి వద్ద నుండి రూ.2000 నగదు, 3 బైకులు, స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కి తీసుకెళ్లి, కేసు నమోదు చేసినట్టు తెలిపారు. చట్ట వ్యతిరేక విధానాలను అవలంభిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠ భూమిపూజ

నవతెలంగాణ-మిర్యాలగూడ

రామాయణంను తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు మహిళ కవయిత్రి కుమ్మర మొల్ల మాంబ విగ్రహ ప్రతిష్ట భూమి పూజను నల్గొండ జిల్లా మిర్యాలగూడ సాగర్ రోడ్డులోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కూడలిలో కుమ్మరి నాయకులు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఆశడం మాసంలో జరిగే బోనాల ఉత్సవానికి కుమ్మరుల దైవమైన మొల్లమాంబ విగ్రహాన్ని ప్రతిష్టించే పూర్తి చేస్తామన్నారు. దీనికి శకరిస్తామన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగరి భార్గవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. బోనాలు ఎంతో ప్రసిద్ధి చెందిన పండుగ కనుక ఆరోజున విగ్రహాన్ని ప్రారంభించి సుమారు రెండు వేల మంది ఆడపడుచులతో బోనాలు తీసి అంగరంగ వైభోవంగా అమ్మవారికి తొలి బోనం సమర్పించాలని విగ్రహ కమిటీ సభ్యులు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మిశెట్టి వేణుబాబు, మల్లికంటి రాములు, చిల్లపురం సర్పంచ్ రేణు బాబు, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, కామిశెట్టి రామకృష్ణ, కామిశెట్టి శ్రీను, నీలకంఠం సాంబయ్య, నీలకంఠం అంజయ్య, అయ్యన్న, గుమ్మడవల్లి రాములు, పుల్లారావు, గర్షకోటి సైదులు శ్రీను, అశోక్, శ్రీకాంత్, సైదులు, నరసింహ, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

శ్రీ తిరుమల ఫ్యామిలీ ఏసీ రెస్టారెంట్ ప్రారంభించిన డీఎస్పీ

నవతెలంగాణ-చివ్వెంల

ప్రయాణికులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూర్యాపేట డీఎస్పీ జి.రవి పేర్కొన్నారు. మండల పరిధిలోని అక్కలదేవి గూడెం శివారులో 365 బీబీ జాతీయ రహదారి వెంబడి శ్రీ తిరుమల ఫ్యామిలీ ఏసీ రెస్టారెంట్‌ను ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. రహదారి వెంట ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆహార భద్రత నియమాలు పాటించి వినియోగదారుల మన్ననలను పొందాలని హోటల్ యాజమాన్యానికి సూచించారు. హోటల్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రతతో పాటు రహదారిపై వాహనాల రద్దీకి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారి వెంట హోటల్ ఉన్నందున ప్రమాదాలు, చోరీలు జరిగే అవకాశం ఉన్నందున సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ వై. సురేందర్ రెడ్డి, హోటల్ యాజమాన్యం దాశ్యం శ్రీనివాస్, ఖమ్మంపాటి శ్రీనివాస్ గౌడ్, లీలావతి, ఉమాదేవి, సిరి, రమ్య శ్రీ, సౌమ్య శ్రీ, వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీయుత గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మిర్యాలగూడ
I.A.No. 2023
IN
O.S.No.66 OF 2017

ముండ్లగిరి పవన్ కుమార్ మైనర్ అయినందున ముండ్లగిరి పద్మ ...Plaintiff

AND

ముండ్లగిరి బక్కమ్మ మరియు ఇతరులు ...Defendant

To,
1. ముండ్లగిరి కవిత భర్త: రాములయ్య, వయస్సు: 45 సం॥లు, వృత్తి: గృహకృత్యము.
2. ముండ్లగిరి మరియమ్మ భర్త: రమేష్‌చంద్ర వయస్సు:43 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం
ఇద్దరి నివాసము శెట్టిపాలెం గ్రా॥,వేములపల్లి మం॥, నల్లగొండ జిల్లా.

పైన పేర్కొనబడిన వాది Defendant పై "Suit for Partition Separate Possession" దావా దాఖలు చేసినాడు. మీ హాజరు నిమిత్తము పలుమార్లు నోటీసులు పంపిన తామీలు కావటం లేదు. మీ హాజరు నిమిత్తం ది.26.06.2024 న వాయిదా కలదు. ఆ రోజు మీరు స్వయంగా, అడ్వకేట్ ద్వారా గాని హాజరుకాగలరు. లేని యెడల మీరు పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)
సిహెచ్.రఘురామారావు
డి.శ్రీనివాసరావు
యం.సైదులు
న్యాయవాదులు, మిర్యాలగూడ.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NAKRKEAL
O.S.NO.253 OF 2021

Between:
Mitta Mohan Reddy ...Plaintiff
And
1.Reddymalla Yadaiah
2.Koneti Srinu
3.Vadderi Narsihma
4. Yerukala Venkanna ...Defendants

To,
Yerukala Venkanna S/o. Bixam 35 years R/o Cheruvuannaram village of Kattangur Mandal, Nalgonda District.

The above named plaintiff filed above suit for perpetual injunction and same is posted on 18-07-2024 for appearance. You are directed to appear before the Hon'ble court on 18-07-2024 at 10-30 am.

// By Order Of Hon'ble Court //
SUDINI SRINIVAS REDDY,
B.Com,LL.B,
ADVOCATE,NAKREKAL.

PUBLIC NOTICE

General public is hereby informed that my client by name Bilkis Tayyaba, W/o. Mohd. Farooq Palllu, age: 59 years, Occ: house wife, R/o. Flat No.101, H.No.1-9-49/1/ABCD Gowry Shankar Apts, Ramnagar, Hyderabad had given GPA document No.8/IV/2011, dt. 16-4-2011 to Mohsin Ahmed, S/o. Ahmed Ameenuddin, age: 43 years, Occ: private employee, R/o. H.No. 12-2-854, Zeba Bagh, Asif nagar, Hyderabad. My client hereby revokes all the power and cancel the said General Power of Attorney, absolutely and completely and revoke all power or authority there by and there under given to him. If anyone is did any transactions with said Mohsin Ahmed, the said tran sactions are null and void and not binding to my client.

T.KISHORE KUMAR
ADVOCATE: NALGONDA.
Ph.No.9848985001.